ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, ఫిబ్రవరి 22, 2026 | సంపుటి - 22 | సంచిక 147 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పసి పిల్లలపై లైంగిక దాడులు

- 33 మంది బాలులకు నరకం చూపిన దంపతులు
- మరణశిక్ష విధించిన సిబిఐ కోర్టు




అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో దంపతులకుమరణశిక్ష పడింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి.

2 ఐదారాలు



## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, (నినాదం):

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2026 సంవత్సరానికి గానూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్‌టేబుల్‌ను విడుదల చేసింది. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఇప్పుడు పూర్తి షెడ్యూల్‌ను చూసుకోవాలని సూచించింది. షెడ్యూల్‌ను పూర్తిగా తేదీల వారీగా పరిశీలించుకోవాలని పేర్కొన్నది.

## విద్యుత్ సంస్థ నియామకాల్లో బిసి రిజర్వేషన్ల ఉల్లంఘన

**మార్చి 4న నేరుగా పరిశీలించాలని కమిషన్ నిర్ణయం**

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్పీడీసీఎల్ మరియు ఎస్పీడీసీఎల్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం బిసి కమిషన్ దష్టికి తీసుకువచ్చింది.




2

## ప్రధాని నివాసం కోసం మురికివాడల ఖాళీ

- ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు
- దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ

6 ఐదారాలు

## తిరుమలలో పెరిగిన రద్దీ

**దర్శనానికి 18 నుంచి 20 గంటలు**

**వేసవి రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రణాళిక**

తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో స్వామి వారి సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. కాగా శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది స్వామివారిని దర్శించుకున్నారు.



## నెలఖరు వరకు పత్తి కొనుగోళ్లు

**ప్రభుత్వం విజ్ఞప్తితో సిసిఐ నిర్ణయం**

హైదరాబాద్,ఫిబ్రవరి21(నినాదం):

తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది. జాయింట్ సెక్రెటరీ, కేంద్ర జౌళిశాఖకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి లేఖ రాశారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ నిర్ణయంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అయితే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో కూడా పత్తి రైతులకు ఊరట లభించింది.

2



## కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

**అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి**

- డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

2లో..



భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.

వికారాబాద్, ఫిబ్రవరి 21(నినాదం):

రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కల్వకుర్తి ఏడిఏ కార్యాలయంపై ఏసీబీ సోదాలు

**ఏసీబీ సోదాలతోపట్టణంలో కలకలం • రికార్డులు పరిశీలించిన అధికారులు**

కల్వకుర్తి, ఫిబ్రవరి 21(నినాదం):



కల్వకుర్తి పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టడంతో పట్టణంలో కలకలం రేగింది. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లో ఏ డి ఏ గా విధులు నిర్వహిస్తున్న సుందరి కిరణ్ కుమార్ ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నేప థ్యంలో ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు శనివారం కల్వకుర్తి పట్టణంలో ఉన్న ఏ డి ఏ కార్యాలయంలో సోదాలు చేపట్టారు.

2లో..

## స్వావలంబనతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రధాని నరేంద్ర మోదీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(నినాదం):



భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వావలంబన సాధించడం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దీనికోసం సెమీకండక్టర్ చిప్‌ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలిపారు. హెచ్‌సీఎల్ గ్రూప్, ఫాక్స్‌కాన్ కలిసి ఉత్తర్‌ప్రదేశ్‌లోని

▸▸తరువాయి 2లో..



## ఢిల్లీలో ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

- ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్
- నిఘా వర్గాల హెచ్చరికలు జారీ
- ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర

న్యూఢిల్లీ, నినాదం:

దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(Lమ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి.

2

## పాక్‌లో ఆత్మాహుతి దాడి

**16మంది దుర్మరణం**

పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులో శనివారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు పాక్ సైనికులు, ఐదుగురు ఉగ్రవాదులు సహా మొత్తం 16 మంది మరణించారు.



2

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

**దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్, నినాదం:

2

కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు.



## ప్రధాని మోదీ రాజీపడ్డారు

- 18 రోజులు వేచి ఉండకుండా ఏకపక్ష ఒప్పందం
- ట్రేడ్ డీల్ ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ, నినాదం:

అమెరికా విధించిన సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికాతో ఏకపక్ష, భారత వ్యతిరేక వాణిజ్య ఒప్పందం చేసేందుకు కేంద్రం తొందరపడిందని ఆరోపించింది.



## తప్పు చేసిన ఎవ్వరినీ వదలబోం

- లడ్డూలో వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పింది
- లడ్డూ గురించి మాట్లాడితే హెరిటేజ్‌ను ముందుకు తెచ్చారు
- మండలిలో ఫోటోలతో శ్రీవారికి అపచారం
- ఏపీ సీఎం చంద్రబాబు

2



## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

**సుంకాలు వెంటనే అమల్లోకి..**

- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక

2

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(నినాదం):

ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు.





# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి




**మొదటిపేజీ తరువాయి**

పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

## కల్వకుర్తి ఏడిఏ కార్యాలయంపై ఏసీబీ సోదాలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 21(నినాదం):**

కల్వకుర్తి పట్టణంలోని ఏడిఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టడంతో పట్టణంలో కలకలం రేగింది. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లో ఏ డి ఏ గా విధులు నిర్వహిస్తున్న సుందరి కిరణ్ కుమార్ ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నేపథ్యంలో ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు శనివారం కల్వకుర్తి పట్టణంలో ఉన్న ఏ డి ఏ కార్యాలయంలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా డి ఏ ఓ యశ్వంతరావు సమక్షంలో ఏసీబీ సీఐ జలీల్ రికార్డులు తనిఖీలు చేశారు. కిరణ్ కుమార్ వీధుల్లో చేరిన విషయంతో పాటు వేతనం, సెలవులు ఎన్ని తీసుకున్నట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఏఓ స్టేట్మెంట్ తీసుకొని ఎసిబి అధికారులు వెళ్లిపోయినట్లు తెలిసింది. కిరణ్ కుమార్ గతంలో సూర్యాపేట జిల్లాలో డీఆర్డీఏ పీడీగా పనిచేశారు. ఆయన స్వస్థలమైన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామం. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నేపథ్యంలో ఫిర్యాదు ఆధారంగా శనివారం ఏకకాలంలో ఏడు చోట్ల కిరణ్ కుమార్ ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లలో దాడులు నిర్వహించినట్లు ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలోనే కల్వకుర్తి అగ్రికల్చర్ ఏడిఏ కార్యాలయంలో సోదాలు చేపట్టారు.

## నెలఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు

సీసీఐ సంస్థ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో సమస్యను ఎంపీ వంశీ దృష్టికి తీసుకెళ్లారు రైతులు. వెంటనే స్పందించిన ఎంపీ వంశీ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సీసీఐ)తో మాట్లాడి ప్రొక్యూర్మెంట్ గడువును పొడిగించాలని కోరారు. రైతులకు సంబంధించిన పత్తి పంట ఇంకా పూర్తి దశలోకి చేరుకోలేదని.. ఇంకా పత్తి తీసే దశ ఉందని సీసీఐ దృష్టికి తీసుకెళ్లారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియను మరికొన్ని రోజులు కొనసాగించాలని ఆయన కోరారు. ఎంపీ వంశీ లేఖకు స్పందించిన సీసీఐ సంస్థ మరో 7 రోజులు పత్తి కొనుగోళ్లు చేసుకోడానికి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని నియోజకవర్గ రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీ వంశీ కోరారు.

## ఢిల్లీలో ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్ లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతన్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

## ప్రధాని మోదీ రాజీపడ్డారు

**న్యూఢిల్లీ, నినాదం:**

అమెరికా విధించిన సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత భారత్ తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికాతో ఏకపక్ష, భారత వ్యతిరేక వాణిజ్య ఒప్పందం చేసేందుకు కేంద్రం తొందరపడిందని ఆరోపించింది. తొందరపాటు అనేది దెయ్యం పని అని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 2న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వాషింగ్టన్‌కు అర్ధరాత్రి ఫోన్ కాల్ ఎందుకు చేశారని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'అమెరికా సుప్రీంకోర్టు ట్రంప్ గ్లోబల్ టారిఫ్‌లను రద్దు చేసింది. భారత్ మరో 18 రోజులు వేచి చూసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఫిబ్రవరి 2న వాషింగ్టన్‌కు అర్ధరాత్రి కాల్ ఎందుకు సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఎందుకు ఆగలేదు జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే ప్రకటనలే కారణమా జెఫ్రీ ఎఫ్ స్టీన్ ఫైళ్ల ప్రభావమా గౌతమ్ అదానీకి సంబంధించిన అమెరికా క్రిమినల్ కేసా లేక ఇవన్నీ కారణాలా ఈ రోజు కాంగ్రెస్ వాదన సత్యమైంది. ప్రధాని నరేంద్ర మోదీ రాజీ పడ్డారు' అని పవన్ ఖేడా ఆరోపించారు. అమెరికాతో కుదిరిన ఏకపక్ష వాణిజ్య ఒప్పందాన్ని మోదీ ప్రభుత్వం పునఃసమీక్షించాలని కాంగ్రెస్ నేత రణదీప్ సుర్జేవాల్ అన్నారు. అమెరికా కొత్తగా ప్రతిపాదించిన సుంకాల స్థిరత్వం, భారత్‌పై వాటి వర్తింపును ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ షెడ్యూల్ విడుదల

తాజా టైమ్‌టేబుల్ ప్రకారం.. పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్నల్స్, ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.


## పసి పిల్లలపై లైంగిక దాడులు

లక్నో, నినాదం:

అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో దంపతులకుమరణశిక్ష పడింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఓ కేసు విషయంలో దంపతులకు మరణశిక్ష పడింది. పదేళ్లలో 33 మంది బాలురపై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, ఆ దృశ్యాలను చిత్రీకరించి విదేశాలకు పంపించిన ఈ నరరూప రాక్షస దంపతులకు సరైన శిక్షపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్ భవాన్.. చిత్రకూట్ జిల్లాలో గతంలో నీటిపారుదల శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో తన భార్య దుర్గావతితో కలిసి 2010`2020 మధ్య.. బందా, చిత్రకూట్ ప్రాంతాల్లో బాలురపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. వీరి దారుణాలకు బలైన వారిలో మూడేళ్ల వయసు చిన్నారులు కూడా ఉన్నారు. ఆన్‌లైన్ వీడియో గేమ్స్, బహుమతులు, తినుబండారాల పేరుతో పిల్లలను మభ్యపెట్టి ఇంటికి రప్పించి ఈ దారుణాలకు ఒడిగట్టారు. ఈ దంపతుల దారుణాలకు సంబంధించిన 2 లక్షల వీడియోలు, ఫొటోలను ఇంటర్నెట్ ద్వారా 47 దేశాలకు పంపించారు. నిందితులపై సీబీఐ 2020 అక్టోబరులో కేసు నమోదు చేసింది. మైనర్ బాధితుల పట్ల సీబీఐ దర్యాప్తు సున్నితంగానే కొనసాగింది. రామ్ భవాన్, అతడి భార్యపై 2021 ఫిబ్రవరిలో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ దంపతుల నుంచి ప్రాణాలతో బయటపడిన పిల్లల్లో కొందరి ప్రైవేట్ భాగాలపై గాయాలు అయ్యాయని, వారిలో కొందరు ఏళ్ల తరబడి ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఐదేళ్ల పాటు యూపీలోని పోక్సో కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. తాజాగా కోర్టు తుది తీర్పును వెల్లడించింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పోక్సో కోర్టు అభివర్ణించింది. ఈ కేసులో నిందితులైన మాజీ ఇంజినీరు దంపతులకు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అలానే బాధితులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## విద్యుత్ సంస్థ నియామకాల్లో బిసి రిజర్వేషన్ల ఉల్లంఘన

**హైదరాబాద్, నినాదం:**




రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్ మరియు ఎస్‌పీడీసీఎల్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం బిసి కమిషన్ దష్టికి తీసుకువచ్చింది. ఈ అంశంపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. ఇందులో భాగంగా మార్చి 4వ వారంలో విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలోని విద్యార్థుల వివరాల సేకరణ వేగవంతం చేయాలని కమిషన్ అధికారులకు సూచించింది. రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం శనివారం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ జి. నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయ దేవి, పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారులు డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్ హాజరయ్యారు. సమావేశంలో కమిషన్ వివిధ అంశాలపై చర్చించింది.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కల్వకుర్తి ఏడిఏ కార్యాలయంపై ఏసీబీ సోదాలు

ఈ సందర్భంగా డి ఏ ఓ యశ్వంతరావు సమక్షంలో ఏసీబీ సీఐ జలీల్ రికార్డులు తనిఖీలు చేశారు. కిరణ్ కుమార్ వీధుల్లో చేరిన విషయంతో పాటు వేతనం, సెలవులు ఎన్ని తీసుకున్నట్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఏఓ స్టేట్మెంట్ తీసుకొని ఎసిబి అధికారులు వెళ్లిపోయినట్లు తెలిసింది. కిరణ్ కుమార్ గతంలో సూర్యాపేట జిల్లాలో డీఆర్డీఏ పీడీగా పనిచేశారు. ఆయన స్వస్థలమైన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామం. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నేపథ్యంలో ఫిర్యాదు ఆధారంగా శనివారం ఏకకాలంలో ఏడు చోట్ల కిరణ్ కుమార్ ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లలో దాడులు నిర్వహించినట్లు ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలోనే కల్వకుర్తి అగ్రికల్చర్ ఏడిఏ కార్యాలయంలో సోదాలు చేపట్టారు.

## స్వావలంబనతోనే అభివృద్ధి సాధ్యం

జేవర్‌లో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 'వికసిత భారతానికి 'మేడ్ ఇన్ ఇండియా' చిప్‌లు ఎంతో ముఖ్యం. కరోనా సమయంలో చిప్‌ల సరఫరా వ్యవస్థ దెబ్బతినడంతో.. అనేక ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి నిలిచిపోయింది. వివిధ కర్మాగారాల్లో పనులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో చిప్‌ల తయారీలో స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత దశాబ్దంలో సాంకేతికపరంగా మనం తీసుకుంటున్న చర్యలు.. 21వ శతాబ్దంలో దేశ శక్తిసామర్థ్యాలకు పునాదులు అవుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. హెచ్‌సీఎల్ గ్రూప్, ఫాక్స్‌కాన్ సంస్థలు కలిసి జేవర్‌లో 'ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్' ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాయి. దీని కోసం రూ.3,700 కోట్ల పెట్టుబడిని ప్రకటించాయి. 2028 నాటికి ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిశ్రమ 3,500 ఉద్యోగాలు సృష్టిస్తుందని అంచనా. ఈ ప్లాంట్ నెలకు 3.6 కోట్ల చిప్‌ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## తప్పు చేసిన ఎవ్వరినీ వదలబోం

**పల్నాడు,ఫిబ్రవరి21(నినాదం):**



చెప్పులు వేసుకుని వేంకటేశ్వరస్వామి ఫొటోలను మండలిలో వైకాపా సభ్యులు విసిరేశారని సిఎం చంద్రబాబు మండిపడ్డారు. శ్రీవారి విషయం బయట మాట్లాడకూడదని రెండు రోజులుగా ఆగానన్నారు. వేంకటేశ్వర స్వామి స్వయంగా తనను కాపాడారని.. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు చేసిన నిరసనలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై వినుకొండ సభలో సీఎం మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూను అపవిత్రం చేశారని చెబితే హెరిటేజ్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నారు. 'నేను ప్రాణం పోయినా తప్పు చేయను' అని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదానికి వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పిందన్నారు. తప్పు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తప్పును పక్కవాళ్లపై నెట్టే నీచులు కూడా ఉన్నారన్నారు. అలాంటి కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయం చేయాలా అని విమర్శించారు. తాను కూడా జైలుకు వెళ్తానని ఊహించలేదని.. నోటీసు ఇస్తే సమాధానం చెప్పేవాడినని సీఎం చంద్రబాబు అన్నారు. 'నా ప్రాణం పోయినా పరవా లేదు... రాష్ట్రం కోసం పోరాడతాను' అని చెప్పుకొచ్చారు. చాలా మంది తాను జైల్లో నుంచి ప్రాణాలతో బయటకురారని అనుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మట్లాడుతున్నారని.. రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వివేకా హత్యను గుండె పోటు అని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం నెట్టారని.. వివేకా హత్య చుట్టూ నాటకాల రాయుడు నాటకాలు ఆడారంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు ఆవేదన కలిగించిందన్నారు. కాంగ్రెస్ తీరు దేశానికి మంచిది కాదన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలని తెలిపారు. దేశానికి మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

నెం. G2/773/2025 తేది : 03.02.2026
Gaz. No.41/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం–VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **తాడూర్** మండలములోని **నాగ్‌దేవ్‌పల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.27 గుంటల** భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్–28 (MJR-2/Minor-ML-5) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **1.27** గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్–28 (MJR-2/Minor-ML-5) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: నాగ్‌దేవ్‌పల్లి మండలం: తాడూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.సం. | సర్వే నం./సబ్ డి. నం. | [illegible] | [illegible] | [illegible] | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 118 | పట్టా | మెట్ట | 0.21 | కాజుల నిరూపమ భర్త కుమార్ (0.09) జక్క శ్రీనివాస్ రెడ్డి తండ్రి జైపాల్ రెడ్డి (0.06) జక్క భూపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి (0.06) పుణ్యవతి భర్త పాండురంగా రెడ్డి జక్క రాజేందర్ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి దేశమోని నర్సింలు [illegible] | 119 | విబి | 117 | విబి | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 119 | పట్టా | మెట్ట | 0.30 | [illegible] | 11 | 118 | 121 | విబి | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 113 | పట్టా | మెట్ట | 0.16 | [illegible] భూపాల్ రెడ్డి (0.03) జక్క జైపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి (0.04) జక్క భీంరెడ్డి తండ్రి రంగారెడ్డి (0.06) జక్క రఘుపతిరెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి | 113 | 119 | 12 | విబి | లేవు | లేవు | లేవు | లేవు |

**మొత్తము ఎ.1.27 గుం.లు**

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్–1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్. సం/– అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్. సం/– జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్.

DIPR RO No.1207/LA-PP-Advt/PUB/2025-26


## పాక్‌లో ఆత్మాహుతి దాడి

**లాహోర్, నినాదం:**

పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులో శనివారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు పాక్ సైనికులు, ఐదుగురు ఉగ్రవాదులు సహా మొత్తం 16 మంది మరణించారు. లెఫ్టినెంట్ కల్నల్ స్థాయి అధికారితో పాటు పౌరులూ ఉన్నట్టు సమాచారం. అనేక మంది సైనికులు గాయపడ్డారు. ఆ దేశంలో 15 రోజుల వ్యవధిలో ఇది మూడో ఆత్మాహుతి దాడి కాగా.. ఐదు రోజుల్లో రెండోది కావడం గమనార్హం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బన్ను జిల్లా సరార్ దర్గా ప్రాంతంలో ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో కూడిన ఓ వాహనాన్ని పాక్ భద్రతా దళాలు అడ్డుకున్నాయి. దీంతో ఆత్మాహుతి దళ సభ్యుడు సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. అయితే.. సైన్యానికి చెందిన వాహనం దాడులను తట్టుకునేలా ప్రత్యేకంగా రూపొందించినది కావడంతో పేలిపోలేదు. దీనివల్ల వాహనానికి తీవ్ర నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. పేలుడు ధాటికి ఓ నిఘా సంబంధిత ఆపరేషన్లో పాల్గొంటున్న కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ షాజాదా గుల్ మృతిచెందినట్టు సమాచారం. అయితే.. అఫ్ఘనిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఇటీవలి కాలంలో ఉగ్ర సంఘటనలు పెరిగాయి. కొద్ది రోజుల క్రితం.. తెహ్రిక్`ఎ`తాలిబాన్ పాకిస్థాన్(టీటీపీ) బజౌర్ జిల్లాలోని ఓ చెక్‌పాయింట్‌ను పేలుడు పదార్థాలతో కూడిన వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో 11 మంది భద్రతా సిబ్బంది సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే మలంగిలోని ఓ మదర్సా ఉన్న భవనం వద్ద కూడా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో భవనం పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు ధాటికి పరిసర ప్రాంతాల్లోని భవనాలు సహా అనేక ఇళ్లూ దెబ్బతిన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు




ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్?హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్? హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?– పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్–పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్?–పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధ విమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించ లేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 21:(నినాదం )**

స్టేట్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాల్ బ్యాట్మెంటన్, ఆర్చరీ క్రీడలకు సంబంధించి జిల్లాలలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన క్రీడాకా రులు నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మీట్ లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు






చేరుకున్న క్రీడాకారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో స్టేట్ మీట్ లో పాల్గొనాలని, గెలుపోటములు మన చేతులలో ఉండవని, మన చేతిలో ఉన్నంత వరకు ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లా డుతూక్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి సీఎం పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నా రు. అద్భుత ప్రతిభ కనబరిచి ఖమ్మం కు పేరుతేవాలని మేయర్ తెలిపారు.అనంతరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలలో విజేతలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మెడల్స్, సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు. క్రీడా జెండాను ఎగురవేసి ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచ యం చేసుకొని, వారితో కలిసి కాసేపు బాల్ బాడ్మింటన్ కలెక్టర్ ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టి. సునీ ల్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్ట శంకరయ్య, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. సురేష్, కార్యదర్శి బి. శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళా శాల చైర్మన్ కె. నవీన్, బ్లూమింగ్ మిందాస్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి క్రిస్టోఫర్, ఎస్ జిఎఫ్ కార్యదర్శి రామారావు, సంయుక్త కార్యదర్శి ఆదర్శ్, చిన్ని, క్రీడాకారు లు భూక్యా ఉమ, ఉపేందర్, భూక్యా గోపి, శశికళ, బయ్య నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి

## నూతన సర్పంచ్‌ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి,ఫిబ్రవరి 21 (నినాదం )**

గ్రామాభివృద్ధి రాజకీయాలకు అతీతంగా సాగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి అన్నారు. ఖమ్మంలోని డి.పి.ఆర్.సి సెంటర్‌లో నూతన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితమై ఉండాలని, సర్పంచ్‌గా గెలిచిన తర్వాత గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసి, కలుపుకుని పనిచేయాలని సూచించారు. అలా చేస్తేనే గ్రామంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు.సర్పంచ్‌లు గ్రామ పారిశుద్ధ్యం, పన్నుల వసూ లు, పచ్చదనం పెంపు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించా రు. పంచాయతీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి నిర్ణయాలను నమోదు చేయాలని తెలిపారు.ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా వినియోగించి గ్రామ



పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని, ప్రజల అవసరాల మేరకు పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# పారిశుధ్యం, పరిశుభ్రత పనులు చేపట్టిన పాలకవర్గ సభ్యులు





**ఆర్మూర్, ఫిబ్రవరి 21( నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రోజున స్థానిక సర్పంచ్ పుప్పాల నరేష్ ఆర్ (ప్రముఖ న్యాయవాది) ఆధ్వర్యంలో, ఉప సర్పంచ్ తుపాకుల సదనందం గౌడ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మహిపాల్, కారోబార్ సుదర్శన్, పారిశుద్ధ కార్మికులు కలిసి సమిష్టిగా గ్రామంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులు కొనసాగించారు. ఇటీవల వేసవికాలం ప్రారంభం కావడంతో, వాతావరణంలో మార్పులు, దోమల బెడద పెరిగి పోవడంతో గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు ముందస్తుగా గ్రామంలో పారిశుద్ధ్య, పరిశుభ్రత పనులను చేపట్టారు. వీధి వీధిలో తిరుగుతూ ప్రతి ఇంటి కుటుంబ సభ్యులను కలిసి, తమ ఇంటి పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తమ ఇంటి ముందు ఉన్న నీటి కుండీలను ప్రతిరోజు శుభ్రం చేయించుకుని నీటిని ప్రతిరోజు పట్టుకోవాలని, కుండి పై చెత్తా చెదారం పడకుండా కప్పు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వివరించారు. అంతే కాకుండా గ్రామంలోని (సీసీ డ్రైనేజీ ) మురికి కాల్వలలో దోమల నివారణకు బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో జి.పి.పారిశుద్ధ కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేటి యువత క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలి

## సీఎం కప్ -26 ఫైనల్స్, ఫ్రెండ్స్ కప్ టోర్నీని ప్రారంభించిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రతినిధి ఫిబ్రవరి 21 (నినాదం)**

నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ ఆర్ కళాశాల మైదానంలో సీఎం కప్ -26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ - 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీ లో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ.. అనేక చర్యలు చేపట్టారని,



ఖమ్మంలో సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు. గతంలో తాను అథ్లెటి క్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ



సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాం రెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో..: డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఏసీపీ వెంకట్రావ్, రవి మారుత్, సారంగ పాణి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, ఉమ్మినేని కృష్ణ, మురళి, సాంబ మూర్తి, పలువురు కోచ్లు, పీఈటిలు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.



# మాతృభాషా దినోత్సవ సభలో కట్టెకోలకు సత్కారం

## అభినందించిన ప్రముఖ కవులు సాహితీవేత్తలు

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 21 (నినాదం )**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్రం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలను నిర్వహించారు. ఏపీ రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళారత్న పొట్లూరి హరికృష్ణ నేతృత్వంలో నిర్వహించిన ఈ సభలకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరై తన సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరిస్తూ కవులు సమాజానికి దశాదిశా నిర్దేశించే విధంగా కవిత్వాన్ని వెలువరిం చాలని సూచించారు. అనంతరం కవులను కవయిత్రులను ఘనంగా సత్కరించారు. కట్టెకోల చిన నరస య్యకు శాలువా కప్పి మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మా నించారు. పొట్లూరి హరికృష్ణ పలు వురు సాహితీవేత్తలు నరసయ్యను అభినందించారు.

# ఆయిల్ పామ్ పంటల సాగుకు సకల సౌకర్యాలు

## టి జి ఆయిల్ ఫుడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి







**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 21( నినాదం)**

జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు టీజీ ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి వద్ద ఉన్న ఆయిల్ పామ్ మిల్లును జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ తో కలిసి జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 7200 ఎకరాల విస్తీర్ణంలో 1751 మంది రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారన్నారు. " మన ఊరు, మన ఆయిల్ పామ్, మన భవిష్యత్తు " నినాదంతో ఉద్యానవన, వ్యవసాయ శాఖల సహకారంతో జిల్లాలోని రైతులకు ఈ పంటపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ ఖరీదు రూ. 20,456 ఉందని, ఈ ధర భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల తోటలలో నుండి ఎకరాకు నాలుగు నుంచి ఐదు టన్నుల పంట దిగుబడి వస్తున్నందున రైతులు మంచి ఆదాయాన్ని పొందే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ సంస్థ రైతుల నుంచి పామ్ పంటను దళారుల బెడద లేకుండా నేరుగా బీచుపల్లి ఫ్యాక్టరీలో తీసుకుని రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వెంకటాపురం స్టేజి దగ్గర, ధరూర్ లో పంటను నేరుగా సేకరించు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో బీచుపల్లి వద్ద రూ. 47 కోట్ల వ్యయంతో కొత్త ఆయిల్ పామ్ మిల్లు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం నుంచి తీసుకోవడం జరిగిందని ఇందుకు సంబంధించిన సివిల్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ పంట వేసేందుకు అవసరమైన ఎరువులు, డ్రిప్, హార్వెస్టింగ్ పనిముట్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, రైతులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఆయిల్ ఫెడ్ అధికారి శివనాగిరెడ్డి, తదితరులున్నారు.

### చిన్నారులకు, మాతృమూర్తులకు పోషకాహారం అందించి

# ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలి

**ఆర్మూర్, ఫిబ్రవరి 21 (నినాదం):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు, మాతృమూర్తులకు, గర్భిణి స్త్రీలకు వారు ఆరోగ్యవంతులుగా ఉండేలా ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని, విటమిన్ ఏ, తో కూడిన మందులను సకాలంలో అందిస్తూ ఆరోగ్యవంతులుగా ఉండేలా అంగన్వాడీ కార్యకర్తలు తీర్చిదిద్దాలని తిమ్మాపూర్ సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానందం గౌడ్ లు అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల నాలుగు అంగన్వాడి కేంద్రాలలో శనివారం రోజున సర్పంచ్ అధ్యక్షతన అన్న ప్రసన్నకార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్ర కార్యకర్తలు నిర్వహించారు. చిన్నారులకు అన్న ప్రసన్నం గావించి, మందులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పల నరేష్ మాట్లాడుతూ, మాతృమూర్తులు, గర్భిణి స్త్రీలు, చిన్నారులు అంగన్వాడి కార్యకర్తలు అందించే



పౌష్టికారాన్ని తీసుకుంటూ, వారు అందించే మందులను సైతం తీసుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ప్రసవాలను ప్రభుత్వ ఆస్పత్రిలో చేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యదర్శి మైపాల్, కారోబార్ సుదర్శన్, ఏ.ఎన్.ఎం. శ్రీలేఖ, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# రెండు వారాల్లో 134 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

## పోలీసు కమిషనర్ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 21 (నినాదం)**

ఈ నెల 9 నుంచి 20వ తేది వరకు 134 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించి మొత్తం 134 కేసుల నమోదు చేయగా రూ.12,10,000 జరిమానా విధించగా వీరిలో 13 మందికి వారం



రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ వెల్లడించారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహన పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని సీపీ తెలిపారు.

# బాలికల సాధికారతకు కేజీబీవీలు బలమైన వేదికలు

## నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్






**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 21 (నినాదం)**

గ్రామీణ బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ దృఢ సంకల్పానికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ పేర్కొన్నారు. బాలికల సాధికారత, నాణ్యమైన విద్య మరియు ఉన్నత లక్ష్యాల సాధనలో కేజీబీవీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు.
శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో ల్యూమినస్ లీగ్ ఆఫ్ కేజీబీవీలు , ప్రేరణ కార్యక్రమం, ఎస్సెస్సీ & ఇంటర్ విద్యార్థుల సన్మానోత్సవం, పూర్వ విద్యార్థులు మరియు ఉత్తమ ఉద్యోగుల సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. నిరంతర శ్రమ, పట్టుదల, సమయపాలనతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో గొప్ప విజయాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువుల ఆశలను నెరవేర్చేలా చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఫలితాల సాధన దిశగా జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోందని, రానున్న ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ఆరో స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కేజీబీవీల్లో చదివిన పూర్వ విద్యార్థినులు ఎంబీబీఎస్ సహా ఉన్నత విద్యను అభ్యసించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాలు పొందుతున్నారని తెలిపారు. కేజీబీవీలు బాలికలకు రక్షణ, ఆరోగ్యం, నాణ్యమైన విద్యా సదుపాయాలు, పోషకాహారం అందిస్తూ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి మాట్లాడుతూ జిల్లాలోని 20 కేజీబీవీల్లో విద్యార్థినులకు అందిస్తున్న విద్యా, వసతి, సహపాఠ్య కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పూర్వ విద్యార్థినుల విజయాలు ప్రస్తుత విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని తెలిపారు. కేజీబీవీల్లో విధులు నిర్వహించే ఉద్యోగస్తులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వివిధ స్థాయి ఉద్యోగులను అదనపు కలెక్టర్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థుల విజయగాథలు మరియు సిబ్బంది ప్రతిభ కేజీబీవీ విద్యార్థుల అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సమగ్ర శిక్ష అభియాన్ ఫైనాన్స్ అధికారి మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, త్యాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, నూరుద్దీన్, శోభారాణి కిరణ్ కుమార్, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు



# చెట్టుకు బైకు ఢీ..

## వ్యక్తి మృతి - కేసు నమోదు

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 21( నినాదం)**

చెట్టుకు బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందగా కేసు నమోదు చేసిన సంఘటన శాంతినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్స కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి అందాజ 10 గంటల 30 నిమిషాల సమయంలోకలుకుంట్ల శివారులోని బూడిదపాడు గ్రామానికి చెందిన పరమేష్ రెడ్డి పొలం దగ్గర మద్దూరు గ్రామానికి చెందిన హరిజన నాగరాజు (37)తన యొక్క బైకు ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు పక్కన ఉన్న సుంకేసుల చెట్టుకి ఢీకొనగా రక్త గాయాలు కావడంతో ఈ సంఘటన చూసిన అమరాయి గ్రామానికి చెందిన వ్యక్తులు మద్దూరు గ్రామంలోని వారి యొక్క బంధువులకు తెలియజేయగా వారు వచ్చి 108 అంబులెన్స్ ద్వారా కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడం జరిగింది. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు మృతుడి భార్య బ్రహ్మేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

# ఫిబ్రవరి 22న గురుకుల ప్రవేశ పరీక్ష

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి21( నినాదం )**

2026-2027 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలతో పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి ఆదివారం 22న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తునట్లు జిల్లా సమన్వయకర్త శోభారాణి, జిల్లా రూట్ అధికారి కె. రామాంజనేయులు శనివారంఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మొత్తం 6,284 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది.




ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జిలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని.. వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి.

ఎడిటోరియల్

ఇది ఓ రకంగా చెప్పాలంటే నాజీలను మించిన నియం తృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదిరించడం అలవాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదన లను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయి తనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయ పడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడా నికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించు కున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచే శారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణ మైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థి తులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయిం చాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వే టివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# తిరుమలలో పెరిగిన రద్దీ

దర్శనానికి 18 నుంచి 20 గంటలు
వేసవి రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రణాళిక



**తిరుమల,ఫిబ్రవరి21(నినాదం):** తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో స్వామి వారి సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. కాగా శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. ఇదిలావుంటే త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవులకు రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. భక్తు లకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్న ప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో వసతి సదుపా యాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్న ట్లు తెలిపారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియో గాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపాటమెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైం దని వివరించారు.వేసవిలో భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని అదనపు ఈవో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నేటి తరానికి ఆదర్శం... కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకితుడు. ఆయనే నిస్వార్థానికి నిలువెత్తు రూపం కొండా వెంకటప్పయ్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చలమైన దీక్షా దక్షత, అరమరకలేని అమా యకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమించిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు.

స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతంత్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు."విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది.

కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు.

కొండా వెంకటప్పయ్య జయంతి



ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగించాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు.

1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్‌ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు.

1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్యదర్శి వెంకటప్పయ్యే. ఆరోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నికయ్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు.

1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది.

1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు.

1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య.

ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

**– రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

ప్రధాని నివాసం కోసం
# మురికివాడల ఖాళీ
ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు
దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(నినాదం):** దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తు న్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జిద్ క్యాంప్, డిబిడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్లు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వానికి చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదలు అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు. కాగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి.. పునరావాసంపై స్పష్టత కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈ చర్యలు రాజధాని సెంట్రల్ జోన్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు తెలిపారు.

# సాంకేతిక దిశగా తెలంగాణ అర్బన్ ప్లానింగ్ పాలసీ

తెలంగాణ అర్బన్ ప్లానింగ్ పాలసీ అనేది పౌర స్నేహపూర్వక అభివృద్ధి భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఒక విధానం. అర్బన్ పాలసీ అనేది పట్టణ ప్రణాళికలు ఒక నమూనా మార్పు పట్టణీకరణ వేగవంతమైన పెరుగుదల తదితర వనరుల ఫలితంగా ప్రపంచ జనాభాలో సగానికి పైగా ప్రజలు నగరాలు మరియు పట్టణాలలో నివసిస్తున్నారు. 2050 నాటికి దాదాపు 70 శాతం మంది ప్రజలు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తారని అంచనా. ఇది గణనీయమైన ఆర్థిక అభివృద్ధికి దారితీస్తుంది. నగరాలు అభివృద్ధిని నడిపించే ఇంజన్లుగా మారతాయి. పెద్ద నగరాలు ఉత్పాదక ప్రయోజనాలను కలిగి ఉండడానికి ఒక ముఖ్య కారణం ఏమిటంటే సమీకరణ మరియు నెట్వర్కింగ్ బాధ్యతలను ఉత్ప్రేఖ పరిచే సామర్థ్యం. ఆర్థిక వ్యవస్థలను సులభతలం చేయడం. కానీ ఈ విస్తృతమైన దృగ్విషయం పట్టణ మౌలిక సదుపాయాల కోసం డిమాండ్ ను పెంచుతుంది. ప్రణాళిక ఆర్థిక పాలన పని అంతర్గతంగా సవాల్ చేస్తుంది. ఇది విపరీతమైన భూమి గృహాల ధరలు పౌర సౌకర్యాల కొరత, ట్రాఫిక్ రద్దీ కాలుష్యం విస్తరణ మురికివాడలు అసమానతలు నేరాలు మొదలైన వాటికి దారి తీస్తాయి.

**అర్బన్ పాలసీ:** భారత ప్రభుత్వం 2018లో నేషనల్ అర్బన్ పాలసీ ఫ్రేమ్ వర్క్( ఎన్ యు పి ఈ) రూపొందించింది. ఈ పాలసీ పట్టణస్థలం నిర్వహణ, క్రియాత్మక రంగాలపై ప్రధానంగా దృష్టి సారించేది . అయితే రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్లోని నిబంధనల ప్రకారం పట్టణ అభివృద్ధి మరియు పట్టణ విధానం అనేది రాష్ట్రము యొక్క అంశం.

**తెలంగాణ అర్బన్ పాలసీ:**
తెలంగాణ రాష్ట్రం నగరాలు,పట్టణాలను అభివృద్ధి చేయడానికి అనేక కార్యక్రమాలను చేపట్టింది. రాజధాని నగరమైన హైదరాబాద్ ప్రపంచ పోటీ తత్వంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సృష్టించుకుంది. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం అనేక రంగాల్లో పురోగమిస్తోంది. వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఖమ్మం వంటి నగరాలు వాటి పరిసర ప్రాంతాలతో ఆర్థిక సంబంధాలను పెంపొందించడం ద్వారా అభివృద్ధి చెందు తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న జిహెచ్ఎంసిలోని 150 డివిజన్లకు అదనంగా మరో 150 డివిజన్లు చేర్చి 300 డివిజన్లుగా ఏర్పాటు చేసి హైదరాబాద్ బృహత్



మహా నగరంగా ఏర్పాటు చేసింది. మళ్లీ వాటిని తిరిగి 3 కార్పొరేషన్లుగా పునర్ విభజించింది అవి వరుసగా 1. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 3 మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ గా విభజించింది. పట్టణ ప్రాంతాల క్రమ బద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, నగరాల కోసం మాస్టర్ ప్లాన్లు అభివృద్ధి చేయడానికి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి.

**తెలంగాణలో ప్రణాళిక:**
తెలంగాణలోభూమి రవాణా మరియు పట్టణ ఆర్థిక అవశ్యకత పట్టణ విప్లవం ద్వారా విడుదలైన అవకాశాలను పొందేందుకు ప్రాదేశిక ప్రాణాళికల మధ్య సమన్వయాన్ని ఉపయోగించడం ముఖ్యం. సంక్లిష్టమైన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అర్బన్ ప్లానింగ్ తప్పనిసరిగా తెరపైకి తీసుకురావాలి. అందువల్ల తెలంగాణ రాష్ట్రం పట్టణ విధానం (టిఎస్ యూపి) పట్టణ ప్రణాళిక యొక్క భవిష్యత్తు పట్ల సమగ్ర మరియు పొందికైన విధానం అవసరం. నగరాల్లో భూమి వినియోగం రవాణా మరియు గృహాల మధ్య పరస్పర చర్యలను నిర్మించడంతో పట్టణ అభివృద్ధిని సులభతరం చేస్తుంది. ప్రధాన నగరాల్లో దృష్టి సారించాల్సిన మూడు ప్రధాన అంశాలు1.ప్రణాళిక పాలన 2. పట్టణ ఆర్థిక 3. మౌలిక సదుపాయాల అభివృద్ధి .ఈ మూడు అంశాలు ఆర్థికంగా సమర్థవంతంగా సామాజికంగా కలుపుకొని పర్యావరణపరంగా నిలకడగా ఆర్థికంగా లాభసాటిగా ఉండే నగరాలు పట్టణాలను నిర్మిస్తాయి. మూడు క్రియాత్మక ప్రాంతాల్లో ప్రణాళిక ద్వారా దృష్టి కేంద్రీకరించబడిన విస్తృత సిఫారసులు ఉన్నాయి. పాలన మారుతున్న పట్టణ అవసరాలకు అను గుణంగా పాత ప్రాచీనచట్టాలు నవీకరించబడిన ఆధ్యాత్మిక చట్టంతో నియమాలను తొలగించడం ఆర్థిక అభివృద్ధిలో పట్టణ స్థానిక సంస్థలను శక్తివంతం చేయడం మరియు బలోపేతం చేయడం ముఖ్యమైనవి. మౌలిక సదుపాయాల డెలివరీని మెరుగుపరచడానికి ప్రణాళిక ప్రక్రియ పరిపాలన సంస్కరణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం పురపాలిక పౌర సేవలకు సంబంధించిన సరళీకృత విధానాలు ప్రణాళికా సంస్థలు మరియు ప్రక్రియలను ఏకీభృతం చేయడం అన్ని స్థాయిలో నిర్మాణ సామర్థ్యం అర్బన్ మేనేజ్మెంట్ను ప్రొఫెషనల్ గా మార్చే దిశగా అర్బన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ఏర్పాటు చేయడం పట్టణ స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ విభాగాలకు మద్దతు ఇవ్వడం ఎన్ని కైన ప్రజాప్రతినిధులు ,మున్సిపల్ అధికా రులను మరింత జవాబుదారీగా అందుబా టులోకి తీసుకురావడం. ఈవిధంగాపాలనలో 100% పారదర్శకత్వతో వ్యవహరించడం పురపాలిక సేవలు సమర్థ వంతమైన సర్వీస్ డెలివరీని నిర్ధారిం చడంలో జిల్లా కలెక్టర్ల పాత్ర పెరిగింది.

**అర్బన్ పాలసీతో సదుపాయాలు:**
తెలంగాణ అర్బన్ పాలసీతో ఎన్నో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. ఇన్నోవేటివ్ ఫైనాన్సింగ్ టెక్నిక్స్, వాల్యూ క్యాప్చర్ ఫైనాన్సింగ్, యాక్షన్ డెవలప్మెంట్ రైట్స్ మొదలైనవి నైపుణ్యం కలిగిన కార్మికులు మరియు స్థానిక ఆర్థిక అభివృద్ధిలో తగిన పెట్టుబడి పురపాలక ఆదాయాల సొంత వనరులను పెంచడం ఆస్తి పన్ను సంస్కరణ యుఎల్బిలను ఆర్థికంగా బలపితం చేసేందుకు సంస్కరణలు రేటింగ్ భూగర్భ డ్రైనేజీ మరియు సరైన ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రణాళికను కలిగి ఉండాలి. ఈ విధంగా నగరాల్లో ఆకుపచ్చని ప్రదేశాల విస్తరణ, రక్షణ,పటిష్టమైన ప్రణాళిక బద్ధమైన మౌలిక సదుపాయాలతో తెలంగాణ అర్బన్ పాలసీలు విజయవంతం అవుతాయి అనడంలో సందేహం లేదు.



**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే**
**(జర్నలిజం) పిజిడిసిజే**
**(జర్నలిజం)ఉస్మానియా యూనివర్సిటీ.**

# కౌమార యువత వ్యక్తిత్వ నిర్మాణమే ధ్యేయంగా..!

(22 ఫిబ్రవరి "ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం" సందర్భంగా)

స్కౌటింగ్ ఆలోచనలకు తుది రూపమిచ్చి వ్యవస్థాపకుడిగా పేరుగాంచిన రాబర్ట్ బాడెన్ పోవెల్‌తో పాటు వారు సహధర్మచారిణి ఓలావె బాడెన్ పోవెల్ జన్మదినం 22 ఫిబ్రవరి (1857) సందర్భంగా ప్రతి ఏట 22 ఫిబ్రవరిన ప్రపంచవ్యాప్తంగా విద్యాలయాల్లో "ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం లేదా వరల్డ్ స్కౌట్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. విశ్వ స్కౌటింగ్ సంఘాలతో పాటు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాయి. 1908లో బాయ్ స్కౌట్స్‌ను ప్రారంభించిన రాబర్ట్ బాడెన్ పోవెల్, 1910లో గర్ల్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను స్థాపించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక పరిపక్వత, దేశభక్తి, వ్యక్తిత్వ విస్తారం, ప్రతికూలతలును ఎదుర్కోవడం, ఆధ్యాత్మిక అనుభూతులు పెంచడమే లక్ష్యంగా పాఠశాల బాలలకు సైనిక శిక్షణ తరహాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ గొడుగు కింద శాస్త్రీయ శిక్షణను అనాదిగా అందించడం జరుగుతున్నది. ప్రపంచ స్కౌట్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు, స్కౌట్ ఆఫీసర్లు, విద్యాలయాలు ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నారు.

**భారత్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం :**



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను గుర్తించిన ఐరాస ప్రస్తుతిస్తూ "శాంతి దూత లేదా సందేశకులు"గా గుర్తించడం ముదావహం. భారత ప్రభుత్వ చొరవతో 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం కావడంతో పాటు 1951లో ఆల్ ఇండియా గర్ల్స్ గైడ్స్ సంస్థ ఏర్పడింది. నేడు దేశవ్యాప్తంగా 57 లక్షల పిల్లలు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను పొందుతున్నారు. భారత్ స్కౌట్స్‌లో 3 – 5 ఏండ్ల పిల్లల్ని బన్నీస్‌గా, 5 – 10 ఏండ్ల విద్యార్థులను కబ్స్‌గా, 10–17 ఏండ్ల విద్యార్థులను స్కౌట్స్‌గా, 17–25 ఏండ్ల యువతను రేంజర్స్‌గా పిలవడం జరుగుతుంది.

**తెలుగు రాష్ట్రాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ :**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 18,510 మంది స్కౌట్స్, 15,150 మంది గైడ్స్‌గా శిక్షణ పొందుతుండగా, తెలంగాణలో 9,145 మంది స్కౌట్స్, 6,489 మంది గైడ్స్ శిక్షణ పొందుతున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఇతర విద్యార్థులతో పోల్చితే స్పష్టమైన గుణాత్మక తేడాను గమనించవచ్చు. బాధ్యత కలిగిన రేపటి పౌర సమాజ స్థాపనకు నేటి బాలలను తగు రీతిలో మలుచుకోవడానికి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌లతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడా అమూల్య సేవలను అందించడం హర్షణీయం.

22 ఫిబ్రవరి రోజున "ప్రపంచ ఆలోచనా దినం లేదా వరల్డ్ థింకింగ్ డే"ను కూడా పాటించడం జరుగుతుంది. గర్ల్ గైడింగ్, గర్ల్ స్కౌటింగ్ చిన్నారులను వినియోగించుకొని వరల్డ్ థింకింగ్ డే నిధులను కూడా సమీకరించడం జరుగుతుంది. వరల్డ్ థింకింగ్ డే–2026 ఇతివృత్తంగా "అవర్ ఫ్రెండ్‌షిప్" అనే అంశాన్ని తీసుకొన్నారు.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# నోటి దురద.. రాజకీయ పైత్యం!

## రాజ్యాంగ ఆశయాలకు నాయకుల ఉరితాడు!

భారత రాజ్యాంగ పీఠికలో 'సౌభ్రాతృత్వం' అనే పదం అత్యంత పవిత్రమైనది. కానీ నేటి రాజకీయ వేదికలపై కనిపిస్తున్నది మాత్రం పచ్చి విద్వేషం, కుళ్లు, కుతంత్రం. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల 'రూప్ రేఖ వర్మ' కేసులో చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే, మన నాయకత్వ గణం ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతోంది. స్వేచ్ఛ అంటే నోటికి వచ్చినట్లు వాగడం కాదు, సమానత్వం అంటే ప్రత్యర్థిని అథఃపాతాళానికి తొక్కడం అంతకంటే కాదు. రాజ్యాంగం మనకు ప్రసాదించిన అత్యున్నత విలువలను నేటి రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ఓట్ల వేటలో బలిపీఠం ఎక్కిస్తున్నారు. సోదర భావం అనే పునాదిపై నిర్మితమైన ఈ దేశంలో, విభజన రాజకీయాల విషపు గింజలు నాటుతూ, సమాజాన్ని నిలువునా చీలుస్తున్న వైనంపై సుప్రీంకోర్టు వేసిన మొట్టికాయలు ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేయాలి.

జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు పాలకుల వెన్నులో వణుకు పుట్టించాలి. "ప్రసంగానికి మూలం ఆలోచన" అని కోర్టు పేర్కొంది. అంటే, ఒక నాయకుడి మనసులో కంపు కొట్టే ఆలోచనలు ఉన్నంత కాలం, అతడి నోటి నుండి సుగంధం వస్తుందని ఆశించడం అత్యాశే అవుతుంది. నేటి రాజకీయాల్లో విమర్శల స్థాయి పాతాళానికి పడిపోయింది. ప్రత్యర్థులపై బురద చల్లడం, కులమతాల మధ్య చిచ్చు పెట్టడం, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ఒక కళగా మారిపో యింది. అధికార దాహం కోసం దేశ ప్రయో జనాలను, సామాజిక సామరస్యాన్ని తాకట్టు పెడుతున్న నాయకులకు అసలు రాజ్యాంగం పట్ల కనీస గౌరవం ఉందా? అని సామాన్యుడు ప్రశ్నించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. చట్టాలు కేవలం బయటకు వచ్చే మాటలను మాత్రమే పట్టుకోగలవు, కానీ కుళ్లిన మెదళ్ల నుండి పుట్టే విద్వేషపు ఆలోచనలను మార్చడం ఏ చట్టానికి సాధ్యం కాదు. ఇది కేవలం వ్యవస్థల వైఫల్యం కాదు, ఇది నాయకత్వ నైతిక పతనం.

ప్రస్తుత కాలంలో 'విద్వేష ప్రసంగాలు' అనేవి కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. అవి క్షేత్రస్థాయిలో మనుషుల మధ్య గోడలు కడుతున్నాయి, రక్తపాతానికి దారితీస్తున్నాయి. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అదే రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కడం కంటే నీచం మరొకటి ఉండదు. నాయకుల మాటలు సమాజాన్ని ఏకం చేసే అమృతంలా ఉండాలి కానీ, ప్రజల మధ్య చిచ్చు పెట్టే పెట్రోల్ లా మారకూడదు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదేళ్లకోసారి ఓట్లు వేయడం కాదు, ఒకరినొకరు గౌరవించుకోవడం. కానీ, అసెంబ్లీల నుండి పార్లమెంటు వరకు, గల్లీ రాజకీయాల నుండి ఢిల్లీ పీఠాల వరకు వినిపిస్తున్నది కేవలం విద్వేషపు అరుపులే. ఇవి వింటుంటే అసలు మనం ఒక నాగరిక సమాజంలో ఉన్నామా? లేక అనాగరిక అరణ్య కాలానికి వెనక్కి వెళ్తున్నామా? అనే సందేహం కలుగుతోంది. విభజించు.. పాలించు అనే పాతబడ్డ బ్రిటీష్ సూత్రాన్ని మన దేశ నాయకులు మరింత క్రూరంగా అమలు చేస్తున్నారు.

వ్యవస్థల వైఫల్యం కూడా ఈవిద్వేష రాజకీయాలకు ఎరువు వేస్తోంది. ఒక నాయకుడు విషం చిమ్మినప్పుడు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, ఎన్నికల సంఘం తమ యజమానుల ఆజ్ఞల కోసం ఎదురుచూడటం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. శిక్షల భయం లేకపోవడం వల్లే నోటికి ఏదొస్తే అది వాగడం పరిపాటిగా మారింది. సుప్రీంకోర్టు ఎన్నిసార్లు హెచ్చరించినా, ఎన్ని మార్గదర్శకాలు ఇచ్చినా పరిస్థితిలో మార్పు రావడం లేదు. దీనికి ప్రధాన కారణం రాజకీయ పార్టీల నైతిక దిగజారుడుతనం. ద్వేషాన్ని పెంచే వారికే టిక్కెట్లు ఇవ్వడం, వారిని స్టార్ క్యాంపెయినర్లుగా మార్చడం చూస్తుంటే, మన రాజకీయ వ్యవస్థ ఎంతటి భయంకరమైన పైత్యంతో నిండి ఉందో స్పష్టమవుతోంది. అధికారం కోసం ఆత్మగౌరవాన్ని, దేశ ఐక్యతను పణంగా పెట్టే నాయకత్వాన్ని మనం ఎంతకాలం భరించాలి? ఇలాంటి నాయకులు దేశానికి మార్గదర్శకులు కాదు, దేశ భవిష్యత్తుకు శాపగ్రస్తులు.

పరిష్కారం ఎక్కడ ఉంది?.
ఇది కేవలం న్యాయస్థానాల వల్లనో, కొత్త చట్టాల వల్లనో సాధ్యమయ్యేది కాదు. ప్రజల్లో చైతన్యం రావాలి. ద్వేషాన్ని పండించే నాయకులను ప్రజలు గల్లా పట్టుకుని ప్రశ్నించాలి. అభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి అంశాల మీద కాకుండా, భావోద్వేగాల మీద రాజకీయం చేసే వారిని ఓటుతో కొట్టాలి. అప్పుడే ఈ రాజకీయ మురికి శుభ్రపడుతుంది. నాయకులు తమ నోటిని అదుపులో పెట్టుకోవాలి, లేదంటే కాలమే వారికి గుణపాఠం చెబుతుంది. రాజ్యాంగ పీఠికలోని 'సౌభ్రాతృత్వం' అనే పదానికి అర్థం తెలియని వారు దేశాన్ని పాలించే అర్హతను కోల్పోతారు. మాటల తూటాలతో సమాజాన్ని గాయపరచడం ఆపాలి. మన పిల్లలకు మనం విద్వేషం నిండిన దేశాన్ని కాకుండా, ప్రేమ మరియు గౌరవం ఉన్న సమాజాన్ని వారసత్వంగా ఇవ్వాలి. రాజ్యాంగ స్ఫూర్తి వర్ధిల్లాలంటే నాయకుల మెదళ్లలో ఉన్న విద్వేషపు చెత్తను ముందుగా తుడిచిపెట్టాలి. అది జరగనంత కాలం, ఈదేశం రాజ్యాంగం కన్న కలలకు దూరంగానే ఉంటుంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**



# నల్లేరుతో ఆరోగ్యం



## నల్లేరు కాడల పచ్చడి..
## ఇలా చేస్తే అద్భుత:.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా..

**నల్లేరు కాడల పచ్చడి "వెల్వెట్ గ్రేప్ చట్నీ" లేదా తమిళంలో "పిరండై సట్నీ" అని కూడా పిలువబడే ఈ వంటకం తెలుగు రాష్ట్రాలలోని సాంప్రదాయ వంటలలో ఒకటి. ఇది కేవలం రుచికి మాత్రమే కాకుండా, శరీరంలోని వాతాన్ని తగ్గించే సహా అనేక ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఈ పచ్చడిని ఇంట్లో తయారుచేయడం కొద్దిగా శ్రమతో కూడుకున్నప్పటికీ, దాని అద్భుతమైన రుచి, ఔషధ గుణాలు ఆ శ్రమను మరిపిస్తాయి. బయట మార్కెట్‌లో సులభంగా లభ్యం కాని ఈ పచ్చడిని ఇంట్లో ఓపికగా తయారుచేసుకోవడం ఎంతో ఉత్తమం.**



**తయారీ విధానం దశలవారీగా...**

1. నల్లేరు కాడల శుభ్రపరచడం:
నల్లేరు కాడల పచ్చడి తయారీలో మొదటి, అత్యంత ముఖ్యమైన దశ నల్లేరు కాడలను శుభ్రపరచడం. ఈ కాడలు వలిచేటప్పుడు చేతులకు దురద పెట్టే లక్షణం ఉంటుంది. దీనిని నివారించడానికి, కాడలను వలిచే ముందు చేతులకు నూనెను బాగా పట్టించుకోవాలి. కాడల పైభాగంలో ఉన్న పీచును చేతితో లేదా కత్తితో జాగ్రత్తగా తొలగించాలి. ఈ పీచు పూర్తిగా తొలగించడం చాలా ముఖ్యం. పీచు తీసిన తర్వాత, కాడలను ఉప్పు (కళ్ళుప్పు) కలిపిన నీటిలో రెండు నుండి మూడు సార్లు శుభ్రంగా కడగాలి. ఇది కాడలలో ఉండే దురద గుణాన్ని పూర్తిగా తొలగిస్తుంది. కడిగిన కాడలను చిల్లుల గిన్నెలో వేసి నీరు పూర్తిగా వడిగిపోయే వరకు పక్కన పెట్టుకోవాలి.

**2. దినుసుల వేయించడం:**
పచ్చడికి అవసరమైన కొన్ని దినుసులను వేయించుకోవాలి. ఒక పాన్‌లో కొద్దిగా వేరుశనగ నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కాక, ఒక గుప్పెడు పచ్చిశనగపప్పు, అర గుప్పెడు పొట్టు మినప్పప్పు (లేదా ఛాయ మినప్పప్పు), అర గుప్పెడు పచ్చి వేరుశనగ గుళ్ళు వేసి ముప్పావు భాగం వేగే వరకు వేయించాలి. అవి వేగిన తర్వాత, కొద్దిగా ధనియాలు, జీలకర్ర, ఇంగువ, ఎండుమిరపకాయలు వేసి మాడిపోకుండా దోరగా వేయించాలి. చివరగా, కొద్దిగా పచ్చి కొబ్బరి ముక్కలు వేసి ఒక్కసారి వేయించి వెంటనే దించేయాలి. కొబ్బరి ఎక్కువ వేగకుండా చూసుకోవాలి, ఒక సగటు వేడి తగిలితే చాలు. ఈ వేయించిన దినుసులను ఒక పళ్ళెంలోకి తీసుకుని చల్లారనివ్వాలి.

**3. నల్లేరు కాడలు, కూరగాయలు మగ్గించడం:**



అదే పాత్రలో మరికొద్దిగా వేరుశనగ నూనె వేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత, ఒక ఉల్లిపాయ, ఒక టమాటా ముక్కలను వేసి పావు శాతం మగ్గించాలి. ఆ తర్వాత, శుభ్రం చేసి పెట్టుకున్న నల్లేరు కాడలు, తినగలిగే కారాన్ని బట్టి పచ్చిమిరపకాయలు వేసి బాగా మగ్గించాలి. ఈ మిశ్రమం 90% మగ్గిన తర్వాత, రుచికి సరిపడా ఉప్పు, కొద్దిగా పసుపు, పచ్చడికి సరిపడా చింతపండు వేసి కలపాలి. టమాటా వేయకపోతే చింతపండు కొద్దిగా ఎక్కువ వేసుకోవచ్చు. మూత పెట్టకుండా ఐదు నిమిషాల పాటు సన్నని మంటపై మగ్గనివ్వాలి. కావాలంటే, ఈ దశలో కొద్దిగా తెల్ల నువ్వులు, కొన్ని పచ్చి వెల్లుల్లి రెబ్బలు కూడా వేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని కూడా చల్లారనివ్వాలి.

**4. రుబ్బడం:**
వేయించిన దినుసులు, మగ్గించిన నల్లేరు కాడల మిశ్రమం పూర్తిగా చల్లారిన తర్వాత, వాటిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడు నీళ్ళు ఎక్కువ పోయకుండా జాగ్రత్తపడాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు చుక్క చుక్కగా పోస్తూ గట్టిగా ఉండేలా రుబ్బుకోవాలి. పచ్చడి మరీ పల్చగా ఉండకూడదు.

**5. పోపు తయారీ:**
పోపు కోసం, ఒక చిన్న పాత్రలో నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కాక, ఆవాలు, పచ్చిశనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర వేసి దోరగా వేయించాలి. అవి వేగిన తర్వాత, ఎండుమిరపకాయ ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి. చివరగా, కొద్దిగా తెల్ల నువ్వులు వేసి కలిపి వెంటనే దించేయాలి.



**6. అంతిమ సమ్మేళనం:**
రుబ్బిన పచ్చడిని ఒక గిన్నెలోకి తీసుకుని, తయారుచేసి పెట్టుకున్న పోపును అందులో వేసి బాగా కలపాలి. ఇప్పుడు నల్లేరు కాడల పచ్చడి వడ్డించడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ పచ్చడి అన్నంతో పాటు ఇడ్లీ, దోసె, గారెలు, చపాతీలు, పూరీలు, రాగి సంకటి వంటి అనేక రకాల ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తుంది. నల్లేరు కాడలు ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి అందిస్తూ, ప్రత్యేకమైన నువ్వుల రుచితో కూడిన ఈ పచ్చడి తిన్న కొద్దీ తినాలనిపించేలా చేస్తుంది.

---

### హోటల్‌లో భోజనం చేసిన తర్వాత
# సోంపు తినకపోతే ఏమవుతుందో తెలుసా..?

**మనం హోటళ్లలో భోజనం ముగించగానే వెయిటర్లు ఒక చిన్న గిన్నెలో సోంపును తీసుకువస్తారు. చాలామంది దీనిని కేవలం రుచి కోసం మాత్రమే తింటారు. కానీ దీని వెనుక ఉన్న అసలు కారణాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. హోటళ్లలో లేదా శుభకార్యాల్లో భారీ భోజనం చేసిన తర్వాత సోంపు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, శరీరానికి అనేక పోషకాలు అందుతాయని ఆయుర్వేదం ఆధునిక శాస్త్రం చెబుతున్నాయి.**

**జీర్ణక్రియకు దివ్యౌషధం**

సోంపు గింజలలో సహజమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కడుపులో ఆహారం త్వరగా అరగడానికి అవసరమైన జీర్ణరసాల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ముఖ్యంగా మసాలాలు ఎక్కువగా ఉండే హోటల్ భోజనం తిన్నప్పుడు కలిగే అజీర్తి, గ్యాస్ మరియు కడుపు ఉబ్బరం వంటి సమస్యలను సోంపు సమర్థవంతంగా నివారిస్తుంది. తిన్న ఆహారం త్వరగా అరిగి, శరీరం తేలికగా మారేందుకు ఇది ఎంతో తోడ్పడుతుంది.

**దుర్వాసనకు చెక్ – శ్వాసలో తాజాదనం**
మనం భోజనం చేసిన తర్వాత నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోయి దుర్వాసన వచ్చే అవకాశం ఉంటుంది. సోంపులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఆ క్రిములను నాశనం చేస్తాయి. ఇది లాలాజలం ఉత్పత్తిని పెంచి, నోటిని శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అందుకే భోజనం తర్వాత సోంపు తింటే శ్వాస ఎంతో తాజాగా మారుతుంది.

**అసిడిటీ గుండెల్లో మంట నుంచి ఉపశమనం**

నేటి కాలంలో అసిడిటీ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఆహారం తిన్న తర్వాత కొంత మందికి గుండెల్లో మంటగా అనిపిస్తుంది. సోంపు గింజలు శరీరంలోని పిత్త దోషాన్ని తగ్గించి, కడుపులో మంటను చల్లారుస్తాయి. క్రమం తప్పకుండా సోంపు తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యకు సహజసిద్ధమైన





పరిష్కారం లభిస్తుంది.

**రక్తపోటు నియంత్రణ కంటి చూపు**

సోంపులో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులోని విటమిన్–ఏ కంటి చూపును మెరుగుపరచడానికి ఒక కీలక పోషకంగా పనిచేస్తుంది. అంతేకాకుండా, సోంపు రక్తాన్ని శుద్ధి చేసి, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీనివల్ల చర్మం కూడా సహజమైన మెరుపును సంతరించుకుంటుంది.

---

# చర్మంపై ముడతలా..
### ఈ టిప్స్ ఫాలో అయిపోండి ..
## హీరోయిన్‌లా మెరిసిపోతారు

**చర్మం అందంగా ఉంటే ఆ సంతోషమే వేరు కానీ, కొందరు అందంగా లేరని దాని కోసం వేలకు వేలు ఖర్చు పెట్టి అన్ని వాడుతుంటారు. ఫేషియల్స్ దగ్గర నుంచి క్రీమ్స్ వరకు వాడుతుంటారు.**

**అయితే, వాటి కన్నా ఈ జాగ్రత్తలు తీసుకుంటే చాలు.**


అయితే, మీరు ఏది పాటించిన సరైన పద్ధతిలో చేస్తే స్కిన్‌ని అందంగా కనిపిస్తుంది. దీనికి తగ్గ సరైన డైట్ కూడా ఫాలో అవ్వాలి. ముందు అందం కన్నా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలి.

**ఆహార ప్రణాళిక :**
సరైన సమయంలో తినాలి అంటే ఏ టైం కి ఏయే ఫుడ్స్ తీసుకోవాలో వాటిని మాత్రమే తినాలి. ఏవి పడితే అవి తినొద్దు. ముఖంలో గ్లో తగ్గుతుంది. ఇలా ఒక ఫుడ్ డైట్ పాటించడం వలన ఏజింగ్ సమస్యలు ఉండవు. వయస్సు పెరుగుతున్నా కూడా మీరు మాత్రం యవ్వనంగా కనిపిస్తారు.

**మంచి ఆహారాలు :**
మంచి స్కిన్‌కి మంచి ఫుడ్ చాలా అవసరం. పోషకాహారం తీసుకోవాలి బయట దొరికే జంక్ ఫుడ్స్ అస్సలు తీసుకోకండి. ఇంట్లో వండినవే మాత్రమే తీసుకోండి. ఇలా తీసుకోవడం వల్ల స్కిన్ గ్లో వస్తుంది.

**వ్యాయామం:**
వ్యాయామం మనల్ని అన్ని రోగాల నుంచి కాపాడుతుంది. అలాగే, ఇది చర్మ ఆరోగ్యానికి కూడా పని చేస్తుంది. ఖాళీ సమయాల్లో ఓ వ్యాయామ చేస్తే ట్యాక్సిన్స్ మొత్తం బయటికి పోతాయి. దీని వలన మీరు అందంగా కనిపిస్తారు.





---

### కాళ్ల తిమ్మిర్ల వెనుక
# సైలెంట్ కిల్లర్..
### లైట్ తీసుకున్నారో మీ ప్రాణాలకే రిస్క్..



రోజంతా పని చేసి ఇంటికొచ్చాక కాళ్లు గుంజుతున్నాయా..? రాత్రి పడుకున్నప్పుడు పిక్కలు పట్టినట్లు అవుతున్నాయా? అలసట వల్ల ఏమోలే అని సరిపెట్టుకుంటున్నారా..? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్టే.. కాళ్లలో వచ్చే తిమ్మిర్లు, నొప్పులు కేవలం అలసట వల్ల మాత్రమే రావని.. అవి శరీరంలో పెరుగుతున్న ఏదో ఒక తీవ్రమైన అనారోగ్యానికి ముందస్తు హెచ్చరికలని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డిమిత్రి యారోనోవ్ అభిప్రాయం ప్రకారం.. మీరు నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి లేదా తిమ్మిరి వచ్చి, విశ్రాంతి తీసుకోగానే తగ్గిపోతుంటే అది పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అయ్యే అవకాశం ఉంది. అంటే మీ కాళ్లకు రక్తాన్ని చేరవేసే ధమనుల్లో అడ్డంకులు ఏర్పడ్డాయని అర్థం. దీనిని సకాలంలో గుర్తించకపోతే పాదాలు మొద్దుబారిపోయి.. తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

లోపం ఎక్కడుంది?

శరీరంలో ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతిన్నప్పుడు కండరాలు ఉద్రిక్తంగా మారుతాయి. మెగ్నీషియం, పొటాషియం లేదా కాల్షియం తగ్గడం వల్ల కండరాలు సరిగ్గా పనిచేయవు. విటమిన్ డి, రక్తహీనత, థైరాయిడ్ సమస్యలు కూడా తిమ్మిర్లకు ప్రధాన కారణాలు. కొత్తగా ఏదైనా మెడిసిన్ వాడుతున్నప్పుడు లేదా తీవ్రమైన వ్యాయామం చేసినప్పుడు కూడా ఈ సమస్య రావచ్చు.

ఎప్పుడు ఆందోళన చెందాలి?

సాధారణంగా ఎక్కువసేపు కూర్చోవడం లేదా డీహైడ్రేషన్ వల్ల వచ్చే తిమ్మిర్లు కొద్దిసేపటికే తగ్గిపోతాయి. కానీ పడుకున్నప్పుడు లేదా విశ్రాంతిలో ఉన్నప్పుడు కూడా తిమ్మిర్లు వస్తుంటే.. జలదరింపుతో పాటు కండరాల బలహీనత కనిపిస్తుంటే మాత్రం వెంటనే అలర్ట్ అవ్వాలి.

వీరు జాగ్రత్త

మధుమేహం, థైరాయిడ్ లేదా మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు కాళ్ల నొప్పులను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. వారానికి మూడు నాలుగు సార్లు తిమ్మిర్లు వస్తుంటే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలి. షుగర్ లెవల్స్, కిడ్నీ పనితీరును తనిఖీ చేయించుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.

---

# ఆదిమానవుల ఎగ్ కర్రీ..
### నిప్పులపై ఇలా చేసి తింటే తినేకొద్దీ తినాలనిపిస్తుంది!



ఆదిమానవుల ఎగ్ రెసిపీ గురించి కొత్తగా వింటున్నారా, కానీ ఇది చేసుకుని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. అయితే, దీనిని చేయడానికి నిప్పులు లేదా పొయ్యిని సిద్ధం చేసుకోవాలి. ముందుగా కోడి గుడ్లను తీసుకుని నిప్పులపై 15 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తెల్లగా ఉన్న పెంకులు నల్లబడిన తర్వాత వాటిని ఒక ప్లేట్ లోకి తీసుకోండి. కాలిన గుడ్లను తీసుకుని కోడిగుడ్లు, టమాటా కూర ఎలా వండుకుంటారో అదే రెసిపీని ఫాలో అయ్యి చేసుకుని తినడమే.

నిప్పుల్లో బాగా కాలిన గుడ్డును తీసుకుని, వాటి పెంకులను బ్రేక్ చేసి గుడ్డును బయటకు తీయండి. ఇంకా రుచిగా చేసుకోవాలనుకుంటే టమాటాలు, ఉల్లిపాయలు వేసుకుని కూరలాగా చేసుకుని తింటే టేస్టీగా ఉంటుంది. అయితే, కొందరు ఈ రెసిపీని వేరేలాగా కూడా చేస్తారు. ముందు కోడి గుడ్లను తీసుకుని దానికి మట్టిరాసి నిప్పుల్లో కాల్చుతారు. ఇలా చేస్తే గుడ్డు లోపల బాగా ఉడుకుతుందని నమ్ముతారు. ఆతర్వాత దానినితీసి అప్పటికప్పుడు తినేస్తారు.

---

# ట్రంప్ టారిఫ్‌లు రద్దు..
# కేంద్రం నుంచి ఫస్ట్ రియాక్షన్

ప్రపంచ దేశాలపై విధించిన సుంకాల విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేంద్రం నుంచి స్పందన వచ్చింది. అమెరికా సుప్రీంకోర్టు తీర్పును, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందనను విశ్లేషిస్తున్నామని వాణిజ్య శాఖ అధికారిక ప్రకటనలో పేర్కొంది. "సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మేం పరిశీలిస్తున్నాం. ఆ తీర్పు తర్వాత అధ్యక్షుడు మీడియాతో మాట్లాడారు. అమెరికా యంత్రాంగం కొన్ని చర్యలను ప్రకటించింది. వాటి పర్యవసానాలు ఎలా ఉండొచ్చనే దానిపై విశ్లేషిస్తున్నాం" అని పేర్కొంది.

టారిఫ్‌ల తీర్పును స్వాగతించిన మెక్రాన్
టారిఫ్‌లపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వాగతించారు. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని నియంత్రించే శక్తి మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే.. సుప్రీం తీర్పుపై ఆగ్రహం వ్యక్తంచేసిన ట్రంప్.. ప్రపంచ దేశాలపై మళ్లీ 10శాతం టారిఫ్‌లు విధించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ టారిఫ్‌లు



ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అవి 150 రోజుల పాటు అమల్లోకి అమల్లో ఉంటాయని తెలిపింది. మరోవైపు, భారత్–అమెరికా మధ్య మధ్యంతర ట్రేడ్‌డీల్ ఖరారైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో భారత్‌పై 18 శాతం సుంకాలు ఉంటాయని ట్రంప్ ప్రకటించారు. అయితే అవి ఇప్పుడు 10 శాతానికి దిగిరానున్నాయి.

---




# ట్రంప్ టారిఫ్‌లు రద్దు..
# భారతీయులకు రీఫండ్ వస్తుందా?

భారత్ సహా ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు చెల్లవని అమెరికా సుప్రీంకోర్టు తేల్చేసింది. మరి ఇప్పటివరకు చెల్లించిన సుంకాల మాటేంటీ? ఇప్పుడు అందరిలో మెదిలే ప్రశ్న ఇదే..! ఈ విషయాన్ని కోర్టు కూడా తన తీర్పులో స్పష్టం చేయకపోయేసరికి దీనిపై గందరగోళం నెలకొంది. మరి టారిఫ్‌ల పేరుతో గతేడాది నుంచి అగ్రరాజ్యం వసూలుచేసిన సొమ్మును తిరిగిచ్చేస్తారా? ఒకవేళ అలా చేస్తే భారత ఎగుమతిదారులకు రీఫండ్ ఏమైనా వస్తుందా? ఈ తీర్పుతో భారతీయ కంపెనీలకు ఊరట లభించనుందా?

**ఖజానాకు రూ.12లక్షల కోట్లు**
గతేడాది ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 2న ప్రపంచదేశాలపై ఈ ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. నాటినుంచి డిసెంబరు మధ్య వరకు దిగుమతిదారుల నుంచి అదనపు సుంకాలు వసూలుచేయడం ద్వారా అమెరికా ఖజానాకు 13,300 కోట్ల డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.12 లక్షల కోట్లు) చేరాయని అంచనా. ఈ మొత్తాన్ని ఆయా కంపెనీలకు తిరిగి చెల్లించాలా, వద్దా అనే విషయాన్ని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేయలేదు. అయితే, ఇప్పటికే చాలా కంపెనీలు దీనిపై దిగువ కోర్టులను ఆశ్రయించాయి. కాస్ట్‌కో, రెవ్లాన్, బంబుల్ బీ ఫుడ్స్ వంటి కంపెనీలు రీఫండ్‌ల కోసం పిటిషన్లు దాఖలు చేశాయి.

**ట్రంప్ దూకుడుకు బ్రేకు లేయించిన భారత సంతతి లాయర్.. ఎవరీ నీల్ కత్యాల్..?**

చెల్లింపులు కంపెనీలకే..!
ట్రంప్ భారీ సుంకాలతో భారత ఎగుమతిదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా కొన్ని పరిశ్రమలకు అగ్రరాజ్యం నుంచి వచ్చే మార్కెట్ వాటా తగ్గింది. అయితే, తాజా తీర్పుతో భారత ఎగుమతిదారులకు ఎలాంటి రీఫండ్ దక్కే అవకాశాలు లేవు. ఎందుకంటే ఈ టారిఫ్‌లను చెల్లించింది అమెరికాలోని దిగుమతిదారులే. ఒకవేళ సొమ్ము వెనక్కిచ్చేస్తే అది ఆయా కంపెనీలకే వెళ్తుంది. ట్రంప్ టారిఫ్‌ల కారణంగా భారత ఎగుమతి దారులకు జరిగిన నష్టానికి అమెరికా ఎలాంటి పరిహారం చెల్లించబోదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ తీర్పుతో అగ్రరాజ్య మార్కెట్‌లో మన ఉత్పత్తులకు మళ్లీ గిరాకీ పెరిగే అవకాశం ఉంది. ఒకవేళ అమెరికాలో భారత కంపెనీలు ఏమైనా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంటే.. వారికి కొంతమేర లబ్ధి చేకూరనుంది. ఇక, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని భారత్ పునఃసమీక్షించుకునేందుకు ఈ తీర్పు దోహదపడనుంది.

**రీఫండ్లకు 12–18 నెలల పైనే..**
అయితే, టారిఫ్‌ల సొమ్ము తిరిగి దిగుమతిదారులకు చెల్లించడం అనేది సులువైన ప్రక్రియ కాదు. దీనివల్ల గందరగోళ పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. రీఫండ్‌ల కోసం అమెరికా వద్ద




ప్రత్యేక ఆటోమేటిక్ వ్యవస్థ అంటూ ఏదీ లేదు. కంపెనీలే చట్టబద్ధంగా దీనిపై దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని అగ్రరాజ్య మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ అందుకు కోర్టులు అనుమతినిస్తే.. యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెన్సీ వాటిని సమీక్షించి చెల్లింపులు చేపట్టే అవకాశం ఉంది. అయితే, అది చాలా సుదీర్ఘ ప్రక్రియ. దాదాపు 12–18 నెలలు పట్టొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 'రీఫండ్ వ్యాజ్యాలన్నీ పూర్తయ్యేసరికి రెండేళ్లు పట్టొచ్చు' అని ట్రంప్ కూడా విలేకరులతో అన్నారు.

గతంలోనూ ట్రేడ్‌కు సంబంధించిన కేసుల్లో కంపెనీలకు అమెరికా సొమ్ము తిరిగి చెల్లించిన సందర్భాలు ఉన్నాయి. ఎగుమతులపై హార్బర్ మెయింటినెన్స్ ఫీజు రాజ్యాంగవిరుద్ధమని 1990ల్లో పలు కోర్టులు తీర్పునిచ్చాయి. ఆయా ఎగుమతిదారులు చెల్లించిన ఫీజులను రీఫండ్ చేసేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని న్యాయస్థానాలను ఆదేశించాయి. దానికి అనుగుణంగా యూఎస్ కస్టమ్స్ అధికారులు రీఫండ్ ప్రక్రియ చేపట్టారు. అయితే, ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి ఎన్నడూ రిఫండ్ చేయలేదు. మరి ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చెల్లింపులపై అమెరికా ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే..!

## నవాబ్ కిచెన్ బిర్యాని సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 21 (నినాదం):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో శనివారం నవాబ్ కిచెన్ బిర్యాని సెంటర్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్వహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ నాణ్యమైన ఆహారంను వినియోగదారులకు అందిస్తూ కష్టమర్ ల మన్ననలు పొంది, వ్యాపార రంగం లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్, రమేష్, శ్రీనివాస్, రాజు, మల్కాజిగిరి కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, సయ్యద్ యూసుఫ్ బాయ్, మబ్బు, పిట్టల నాగరాజు, గ్యార ప్రవీణ్, యాదగిరి, సంతోష్ రాందాస్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పివి సత్యనారాయణ, వైనాల ప్రవీణ్, పాండు రంగాచారి, ప్రసాద్ యాదవ్, రాగం రాజు, యాదవ్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా.. తగు చర్యలు తీసుకోండి

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, ఫిబ్రవరి 21(నినాదం):** అల్వాల్ హైటేషన్ రోడ్డు పనులు బి ఆర్ గార్డెన్ నుండి పంచ శీల కాలనీ వరకు నాలుగున్నర కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ట్రాఫిక్ విభాగం వారు అంతరాయం కలిగించడంతెలుసుకున్నమాజీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి పనులనుయుద్ధ ప్రాతిపదికనతొందరలోపూర్తి చేయాలని అధికారులకు ఇంజనీరింగ్ విభాగం డి ఈ ప్రశాంతి ,ఏ ఈ రవళికిఅధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ,బొబ్బిలి సురేందర్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, వెంకట్ గౌడ్ ,దేవేందర్ ,వివి రావు, నర్సింగ్ రావు, భాస్కర్ రెడ్డి, నరేంద్రరావు ,సంపత్ యాదవ్, పంచశీల కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాతృభాషను మరిస్తే మాతృమూర్తిని మరిచినట్లే

### ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్, ఫిబ్రవరి 21(నినాదం):** మాతృభాషను మరిచిపోతే మాతృమూర్తి ని మరిచినట్లే నని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు కొడంగల్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా విద్యార్థులకు పద్యపఠన పోటీలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.పద్యపఠన పోటీల వల్ల విద్యార్థుల్లో సాహిత్యాభిలాష పెరుగుతుందనీ, పఠన, జ్ఞాపక శక్తి పెరుగుతుందని, అన్నారు.ఎవరి మాతృభాష వారికి ముద్దు అని, మాతృభాష అంటే తల్లి పాలతో సమానమని,అలాంటి మాతృభాష ను మరిచిపోరాదని సూచించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ అధ్యాపకులు బంటు నర్సింలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు అనుగుణంగా ఈవీ వాహనాలు

### పర్యావరణహిత వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఉంది

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి






**మల్కాజిగిరి, ఫిబ్రవరి 21(నినాదం):** భవిష్యత్తు తరాలకు అనుగుణంగా పర్యావరణహిత వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వరుణ్ నెక్సా నేరేడ్ మెట్ డివిజన్ సైనిక్ పురిలోని మారుతి సుజుకి ఈ విటారా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని కారు ను ఆవిష్కరణ చేశారు. హైదరాబాద్‌లోని సైనిక్పురి వరుణ్ నెక్సా షోరూమ్‌లో మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ సంస్థ యొక్క తొలి ఎలక్ట్రిక్ ఎస్యువి 'ఈ విటారా 'ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం భారతదేశ ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహంతో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఇంధన వ్యయాన్ని కూడా నియంత్రించవచ్చని తెలిపారు. 'ఈ విటారా ' డెల్టా, జెటా, అల్ఫా వేరియంట్లలో అందుబాటులో ఉంది. 49 కెడబ్ల్యుహెచ్, 61 కె డబ్ల్యూహెచ్, బ్యాటరీ ఆప్షన్లతో గరిష్టంగా 543 కిలోమీటర్ల (ఏఆర్ఏఐ సర్టిఫైడ్) రేంజ్‌ను అందిస్తుంది. సిగ్నేచర్ వై -ఆకార ఎల్ఈడి, డిఆర్ఎల్స్, ప్రీమియం ఇంటీరియర్స్, 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, లెవల్-2 ఆదాస్, 7 ఎయిర్‌బ్యాగ్స్, ఆధునిక థర్మల్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ వంటి ఆధునిక ఫీచర్లతో ఈ ఎస్యువి రూపొందించబడింది. ఎక్స్-షోరూమ్ ధర రూ.15.99 లక్షల నుంచి రూ.19.79 లక్షల వరకు నిర్ణయించబడింది. నెక్సా ఈ-ఎడ్జ్ కింద ప్రత్యేక ఎర్లీ బుకింగ్ ప్రయోజనాలు కూడా ప్రకటించారు. 1 సంవత్సరం వరకు ఉచిత చార్జింగ్ రూ.50,000 విలువైన కంప్లిమెంటరీ చార్జర్ డ ఇన్‌స్టాలేషన్ (31 మార్చి 2026 వరకు) 3 సంవత్సరాల తర్వాత 60% అస్యూర్డ్ బైబ్యాక్

**8 సంవత్సరాల బ్యాటరీ వారంటీ**

3 సంవత్సరాల వాహన వారంటీ 5 సంవత్సరాల ఎక్స్‌టెండెడ్ వారంటీ (పెయిడ్ ఆప్షన్) కార్యక్రమంలో టెస్ట్ డ్రైవ్‌లు మరియు బుకింగ్‌లు ప్రారంభించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సభ్యులు దెబ్జ్యోతి దత్త, యోగేష్ గుప్తా, ఆర్సి రాజు, ఆర్వి నిరంజన్, శ్రీధర్ పాల్, బుచ్చందర్, సాయిరాం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, రేగటి శివకుమార్ గౌడ్, సుమన్ గౌడ్, జె.కె. సాయి గౌడ్, శ్రీనివాస్, శంకర్ రావు, హేమంత్ పటేల్, బంటి, రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం






**మల్కాజిగిరి, ఫిబ్రవరి 21 (నినాదం):** మల్కాజిగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకురాలు పి శైలజా మాట్లాడుతూ మాతృభాషలు సంస్కృతి, గుర్తింపు, విద్యా అభివృద్ధికి ఆధారమని తెలిపారు. యునెస్కో 1999లో ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాషా దినంగా ప్రకటించిన నేపథ్యంలో1952 బంగ్లాదేశ్ భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏటా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటామని, ఈ సంవత్సరం (2026) థీమ్ "యూత్ వాయిస్స్ ఆన్ మల్టీలింగ్వల్ ఎడ్యుకేషన్" గా నిర్ణయించబడిందని తెలియజేసారు. అనంతరం ప్రముఖ కవి, సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎర్రోజు వెంకటేశ్వర్లు జూమ్ మీటింగ్ ద్వారా ముఖ్య వక్తగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఆవిర్భావం, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న మాతృభాషల దుస్థితి, వాటిని కాపాడుకోవాల్సిన తక్షణ అవసరం, బహుభాషా విద్య ద్వారా యువత భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యతపై వివరించారు. కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు మాట్లాడుతూ "ఏ మాతృభాష వారైనా తమ మాతృభాషను రక్షించుకోవాలని, మాతృభాషే మన సాంస్కృతిక గుర్తింపన్నారు. హిందీ అధ్యాపకులు డా. జి.ఎన్. జగన్, సంస్కృత అధ్యాపకులు డా. పి. అహల్య, ఆంగ్ల అధ్యాపకులు డా. ఎస్. రాజేశ్ కుమార్ మాతృభాషల ప్రాముఖ్యత, భారతదేశంలోని భాషా వైవిధ్యం, అంతరించిపోతున్న భాషల రక్షణపై మాట్లాడారు. విద్యార్థులు మాతృభాష గొప్పతనాన్ని తెలిపే పాటలు, గీతాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు అధ్యాపకులు డా. వినోద్ బాబు, డా. తుడి వెంకట రెడ్డి, డాక్టర్ ఎస్ యాదగిరి ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. డా. శోభన్ బాబు వందన సమర్పణ చేశారు.

## 24న ఛలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి



**దుబ్బాక, ఫిబ్రవరి 21(నినాదం):** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను డిమాండ్ చేస్తూ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఈ నెల 24న ఛలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ డిపో సంఘం అధ్యక్షుడు కోదారి రమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 30% ఫిట్మెంట్ అమలు చేస్తామని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిందని వారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి కింద ప్రతినెల 350 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్టీసీ యూనియన్ల పై ఆంక్షలు విధిస్తుందని, వాటిని విరమించుకోవాలన్నారు. ఈనెల 24న జరిగే చలో సెక్రటేరియట్ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కనకయ్య, కార్యవర్గ సభ్యులు చంద్రం, డి. వెంకటయ్య, సత్తయ్య, శ్రీనివాస్, రవీందర్, సాయిలుతో పాటు ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనశుద్ధి గురించి అవగాహన



**దుబ్బాక ఫిబ్రవరి 21 (నినాదం):** విద్యార్థులు విత్తన శుద్ధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు.విత్తన శుద్ధి అనగా విత్తనాలను విత్తే ముందు సిఫార్సు చేసిన రసాయనాలతో శుద్ధి చేయడం. దీని వలన విత్తన మరియు నేల ద్వారా వచ్చే రోగాలను(కాడ కుళ్ళు,వేరు కుళ్ళు,విత్తన కుళ్ళు,వడిపోవడం,పొడి పూత,తొడ కుళ్ళు,తెల్ల పూత,ఆకుమచ్చ రోగం) నియంత్రించవచ్చు అని చెప్పారు.ప్రదర్శనలో భాగంగా కార్బెండాజిమ్ మాంకోజెబ్ కిలో విత్తనానికి 2.5 గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. ఈ ప్రక్రియ వలన రోగాల నియంత్రణ జరుగుతుంది, మొలక శాతం మెరుగుపడుతుంది మరియు ఆరోగ్యకరమైన మొక్కలు ఎదుగుతాయి. అదేవిధంగా ప్రారంభ దశలో పంట నష్టాలు తగ్గి, సాగు పెట్టుబడి కూడా తగ్గుతుంది అని వివరించారు. ఈ ప్రదర్శనలో భాగంగా పెద్దగుండవెళ్ళి సర్పంచ్, ఉపసర్పంచ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి దేవాలయ వార్షికోత్సవం



**అల్వాల్, ఫిబ్రవరి 21 (నినాదం):** అల్వాల్ లోని శ్రీ మహాలక్ష్మి దేవాలయం ఆరవ వార్షికోత్సవ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకొనుటకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ కమిటీ మెంబర్లు తెలిపారు. ఫిబ్రవరి 22 నుండి 24 ఫిబ్రవరి మంగళవారం వరకు వార్షికోత్సవాలు జరుగుతాయని అన్నారు. అన్న ప్రసాద్ వితరణకు అమ్మవారి పూల అలంకరణకు ఆలయ అభివృద్ధికి భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి ధన ,వస్తు రూపేనా, విరాళాలు ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ డి సుధాకర్ రావు, సెక్రెటరీ రఘునాథ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం కమిటీ సభ్యులు శ్రీనివాస్, అశోక్ కుమార్, కె సునీత, పద్మావతి ,సి సునీత పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్ బుక్ డే..



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 21(నినాదం):** రెడ్ బుక్ డే సందర్భంగా శనివారం మల్కాజిగిరిలోని సీపీఎం పార్టీ కార్యాలయం లో పార్టీ సభ్యుల సమక్షం లో కార్ల మార్క్స్ ఫోటోకు పూలమాల వేసి కమ్యూనిస్టు ప్రణాళికా అవసరాన్ని దానిప్రాధాన్యతను తెలియజేస్తూ, సభ్యులందరు పుస్తకం లో ఉన్నటువంటి చాప్టర్లను చదివారు. ఈ సందర్భంగా సీపీఎం మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ బరితెగించిన అమెరికా సామ్రాజ్య వాదం అనే పుస్తకంలో ఉన్నటువంటి అనేక అమెరికా విధ్వంశాలను గురించి చదవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, సీపీఎం మండలం కమిటీ సభ్యులు విజయ్ కుమార్, డి వై ఎఫ్ ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి బొబ్బర శ్రీనివాస్, సూర్యనారాయణ, మురళీమోహన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానం... నయనం ప్రధానం

### విన్ విజన్ ఆసుపత్రి సౌజన్యంతో కంటి వైద్య శిబిరం

### మదర్ తెరిసా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్



**జవహర్‌నగర్, ఫిబ్రవరి21 (నినాదం):** సర్వేంద్రియానం నయనం ప్రధానమని లోకంలో సర్వ ఇంద్రియాలకునయనాలే(కనుపాపలు) ప్రధానమని సర్వ జీవరాసులకు నేత్రాలే ప్రధాన అవయవాలను తెలిపారు. అటువంటి అవయవాల రక్షనే ధ్యేయంగా విన్ విజన్ ఫౌండేషన్, బాలవికాస ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విన్ విజన్ కంటి ఆసుపత్రి యాజమాన్యం ఫిబ్రవరి 22 తేదీన(ఆదివారం) జవహర్ నగర్ పరిధిలోని లెప్రసీ కాలనీలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, ఈ వైద్య శిబిరాన్ని మదర్ తెరిసా కాలనీ ప్రజలే కాకుండా జవహర్ నగర్ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఉచిత కంటి పరీక్షా శిబిరం ఆదివారం స్థానిక మదర్ తెరిసా కమ్యూనిటీ హాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించబడు తుందని ఈ శిబిరం ప్రముఖ నేత్ర వైద్య సంస్థ విన్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని, ఈ వైద్య శిబిరం ఎన్ అండ్ ఎన్ ఫౌండేషన్, బాలవికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఇట్టి అవకాశాన్ని జవహర్ నగర్ ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా పాలనాధికారి హైమావతి



**దుబ్బాక, ఫిబ్రవరి21 (నినాదం):** దుబ్బాక మండలం రామక్కాపేట గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అన్నం, గుడ్డు, బెండ కాయ కూర, టమాటా పప్పు, రసం, పెరుగు లను పరిశీలించారు. బెండకాయ కూర, టమాటా పప్పు సాంబారు మాదిరి నీళ్ళలా ఉందని, రసం మాత్రం పచ్చి పులుసు మాదిరి ఉండడం చూస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి అన్ని సరుకులు, కూరగాయలు, అన్ని అందిస్తుంటే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన కూరలతో కాకుండా భోజనం ఇలా పెడతారా అని కేర్-టేకర్ మరియు ఉపాధ్యాయుల పైన మండిపడ్డారు. 500 కి పైగా విద్యార్థులకు సరిపడా వండకుండా చేసిన కూరలు సైతం 237 మంది విద్యార్థులకు సరిపోకపోగా 132 మంది విద్యార్థులకు గుడ్లు ఎందుకు తక్కువ వండారని వంట సిబ్బందిని ఆరా తీశారు. సగం మంది విద్యార్థులకు కూరలు సరిపోలేదని దగ్గరుండి టమాటా కూర వండించారు. కూరను రుచిగా చేయడానికి పలు సూచనలు చేశారు. కూర వండించి మిగిలిన విద్యార్థులకు పెట్టించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రాసిన సరుకులకు చేసిన వంటకంకి అస్సలు పొంతనే లేదని అసహనం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ రోజు విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని లైబ్రేరియన్, ప్రతి వంటకం విద్యార్థులకు అందరికీ సరిపోయాలని కడుపు నిండా తినేవిధంగా రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఇంత అధ్వానంగా భోజనం పెడుతున్నందుకు గాను కేర్-టేకర్ మరియు ఇతర అధికారులైన కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజీ పడవద్దని ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను విద్యార్థులకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వ్యక్తి అదృశ్యం




**జవహర్‌నగర్, ఫిబ్రవరి 21 (నినాదం):** వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి యాప్రాల్లో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. యాప్రాల్ పరిధిలోని మైత్రి ఎంక్లేవ్ అపార్ట్మెంట్లో కనికరం రాజశేఖర్(51) కనికరం కిరణ్మయి దంపతులు నివాసముం టున్నారు. ఈనెల 20న కనికరం రాజశేఖర్ తనకు ఏఎస్ రావు నగర్ లో పని ఉందని చెప్పి కుమార్తెకు పురమాయించగా ఆమె ద్విచక్ర వాహనంలో తండ్రి రాజశేఖరను ఏఎస్ రావు నగర్‌లో దింపగా రాజశేఖర్ తన కుమార్తెతో తాత, నాన్నమ్మ, ఉండే సీతాఫల్మండికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. ఈ మేరకు అతని భార్య ఇంట్లో వెతకగా అతని మొబైల్ ఫోన్ ను, లేఖను కనుగొనగా ఆ లేఖలో ఆర్థిక సమస్యల కారణంగా ఇంటి నుండి శాశ్వతంగా వెళ్ళిపోతున్నారని పేర్కొన్నాడు. అతని గురించి బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద, తల్లిదండ్రుల వద్ద సంప్రదించగా అతని ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భార్య కిరణ్మయి జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# త్వరలో సిద్దిపేట తంజీమ్ సమస్య పరిష్కారం



**సిద్దిపేట ఫిబ్రవరి 21(నినాదం):** గత రెండేండ్లుగా సిద్దిపేట తంజీమ్ -ఉల్ -మసాజిద్ లో నెలకొన్న సమస్యలు త్వరలోనే చట్టానికి లోబడి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తంజీమ్ -ఉల్ -మసాజిద్ కమిటీ సుప్రీం బాడీ ప్రెసిడెంట్ జుబెర్ హుస్సేన్, తంజీమ్ కమిటీ ప్రెసిడెంట్ జియావుద్దీన్ అసిఫ్ తెలిపారు. శనివారం వారు మీడియా తో మాట్లాడుతూ సిద్దిపేట తంజీమ్ -ఉల్ -మసాజిద్ సొసైటీ పాత రిజిస్ట్రేషన్ నెంబర్ 414/2010 పూర్తిగా రద్దు అయ్యిందన్నారు . దాని బదులుగా 284/2023 లో చేసిన సొసైటీ రిజిస్ట్రేషన్ అధికారికంగా అమలులో ఉందన్నారు. సిద్దిపేట కమిటీ లో ఉన్న సుప్రీం బాడీ మెంబెర్స్ అందరు తంజీమ్ లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట తంజీమ్ కు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లలో కిరాయిదారులు తమ నెలవారీ కిరాయను సిద్దిపేట తంజీమ్ లో డిపాజిట్ చేయాలని కోరారు. సిద్దిపేట తంజీమ్ గుర్తింపు లేని వ్యక్తులు కాని, సంస్థ సభ్యులుకాని, కిరాయి వసూలు చేయడానికి వస్తే వారికి కిరాయి ఇవ్వకూడదన్నారు. ఈ విషయమై సిద్దిపేట కోర్టు ఆర్డర్ ఎ,ఎ నెంబర్ 395 అఫ్ 2024 ప్రకారం ఫయాజ్, మహమూద్లపై ఇంటీరిమ్ ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని తెలిపారు. వారు కిరాయి వసూలు చేసే అధికారం లేదన్నారు. అధికారిక తంజీమ్ నుండి బాధ్యత గల వ్యక్తులకు మాత్రమే కిరాయి చెల్లించాలన్నారు. 2010లో రిజిస్ట్రేషన్ అయిన తంజీమ్ కమిటీ లో ముఖ్య సుప్రీం బాడీ సభ్యులు చనిపోవడం వలన ఆ రిజిస్ట్రేషన్ కాన్సల్ చేసి 2023 లో చట్ట ప్రకారం చేసిన రిజిస్ట్రేషన్ ను అమలులోకి తెచ్చామన్నారు. ఇక సిద్దిపేట తంజీమ్ లో ఎలాంటి సమస్యలు లేవని పారదర్శక పాలనే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామన్నారు. సిద్దిపేట ముస్లిం సమాజ శ్రేయస్సుకు తంజీమ్ నూతన ఒరవడికి నాంది పలుకనుందన్నారు. సిద్దిపేటముస్లిం సమాజం అంత సహకరించాలని పిలుపునిచ్చారు. సమావేశం లో సుప్రీం బాడీ సభ్యులు, తంజీమ్ ఉల్ మసాజిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## గురుకుల ప్రవేశ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### ప్రిన్సిపల్ డివి నరేష్ రాజ్




**కొడంగల్, ఫిబ్రవరి 21 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షలకు ఆదివారం రోజున హాజరయ్యే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్.కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మాడల్ పరీక్ష నిర్వహించి, ఆదివారం రోజు జరిగే పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష లు రాయాలని సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తిలో అభయాంజనేయ స్వామి ఆలయంలో పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్, పాపిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాపయ్య గౌడ్, సింగిరెడ్డి మల్లారెడ్డి, వెంకటేష్, యాదగిరి, శ్రావణ్, సుభాష్ గౌడ్, శ్రీనివాస్, రాఘవేందర్, సునీల్ రెడ్డి, రాజు భక్తులు పాల్గొన్నారు.

## చలో తిమ్మాపూర్



**దుబ్బాక, ఫిబ్రవరి 21 (నినాదం):** దుబ్బాక పట్టణ ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా హలో ప్రజలారా చలో తిమ్మాపూర్ పశువుల అంగడి బజార్ లో మేకలు గేదలు గొర్రెలు అంగడి బజారు పశువుల సంత ఏర్పాటు చేయనైనది యూనియన్ బ్యాంకు వెనుక తిమ్మాపూర్ లో వచ్చే మంగళవారం రోజున పశువుల సంత అంగడి కూరగాయలు సంత అంగడి నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు దుబ్బాక పట్టణం లో రైతులతో మాట్లాడి వాల్ పోస్టర్ తో ప్రచారం చేయడం జరిగింది అన్నారు కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దుబ్బాక సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పరస దేవరాజు.వెంకటగిరి తండా సర్పంచ్ సంతోష్ ఉపసర్పంచ్ వన్నెల విజయకుమార్ గౌడ్ గుర్రాల నరేష్ వార్డ్ మెంబర్ ఓసి నవీన బొప్పాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ బండమీది మల్లయ్య ధర్మారం ఎల్లన్న చేరాపురం స్వామి డిపి పరశురాములు చెల్లాపురం మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

## కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శన

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21 (నినాదం);**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్లో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఓపీ నమోదు, ప్రాథమిక పరీక్షల కౌంటర్లు, ఫార్మసీ విభాగాలను కలెక్టర్ పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్‌తో పాటు ఎముకల వైద్యం, శస్త్ర చికిత్స, పిల్లల వైద్యం, చెవి–ముక్కు–గొంతు, చర్మవ్యాధులు, కంటి వైద్యం, స్త్రీ వైద్య విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు సేవలందించారు. అలాగే మొబైల్ ఎక్స్‌రే, ఈసీజీ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, ఇతర ల్యాబ్ పరీక్షల కోసం నమూనాలను తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు నాణ్యతతో అందించాలని వైద్యులను ఆదేశించారు. హాజరైన సర్పంచులను వారి గ్రామాల నుంచి ఎంతమంది ఏ సమస్యలతో వచ్చారో వివరాలు తెలుసుకున్నారు. ముల్కనూర్, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ కార్యదర్శులు ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించారు. మొత్తం 14 మంది స్పెషలిస్ట్ వైద్యులు సహా 75 మంది సిబ్బంది ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో 310 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించగా, దాదాపు ఐదు లక్షల రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మృత్యుంజయ రెడ్డి సుమారు లక్ష రూపాయల విలువైన మందులను అందించారు. మొత్తం 863 మందికి వైద్య సేవలు అందించగా, జనరల్ మెడిసిన్‌లో 284 మంది, ఎముకల సమస్యలకు 143 మంది, పిల్లల విభాగంలో 93 మంది, చర్మవ్యాధులకు 44 మంది, చెవి–ముక్కు–గొంతు సమస్యలకు 49 మంది, జనరల్ సర్జరీకి 26 మంది, స్త్రీ వైద్య విభాగంలో 34 మంది, కంటి సమస్యలకు 190 మంది చికిత్స పొందారు. మరింత మెరుగైన చికిత్స కోసం 12 మందిని ఎంజీఎం ఆసుపత్రికి, 18 మందిని కంటి శస్త్రచికిత్స నిమిత్తం రిఫర్ చేశారు. 89 మందికి ఎక్స్‌రే, 40 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపాలున్న 54 మందికి పెద్ది వసంత ఫౌండేషన్ ద్వారా అద్దాలు అందజేస్తామని రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ.అప్పయ్య, స్థానిక సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఉపసర్పంచ్ కె.మమత, వంగర, ఎర్రబెల్లి, విశ్వనాథ కాలనీ, ధర్మారం గ్రామాల సర్పంచులు, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, జనగామ నుండి వచ్చిన వైద్యులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## పారమితలో అంబరాన్నంటిన స్మృతి సౌరభం వీడ్కోలు సంబరాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం)**

స్థానిక మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము 'స్మృతి సౌరభం' అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గత పదకొండు సంవత్సరాలుగా పారమితలో విద్యనభ్యసించిన విద్యార్థులు, కేవలం మార్కుల కోసమే కాకుండా, నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ , ఆత్మనియంత్రణ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకున్నారని ఆయన కొనియాడారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విలువలనే ఆయుధాలుగా చేసుకుని సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ కాలం పాటు ఒకే గొడుగు కింద పెరిగిన విద్యార్థులు, తమ పాఠశాల విద్యాభ్యాసాన్ని ముగించుకుని వెళ్తున్న తరుణంలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ ఎదుగుదలకు తోడ్పడిన ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. రాబోయే బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలతో తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని చిన్నారులకు మార్గనిర్దేశం చేశారు.ఉపాధ్యాయుల బోధన, వారి మార్గదర్శకత్వం తమ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే బోర్డు పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ వీడ్కోలు వేడుక కేవలం భావోద్వేగాలతోనే కాకుండా, విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో సందడిగా సాగింది. తమ సీనియర్లకు వీడ్కోలు పలుకుతూ తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్ సమన్వయ కర్త శ్రీనాథ్, మాళవిక, సరిత, లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.. ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్**

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

అమెరికన్ ఇండియన్ ఫౌండేషన్ (ఏఐఎఫ్) ఆధ్వర్యంలో చెల్పూర్ లో నిర్వహించిన అన్యువల్ షేర్ ఔట్ కార్యక్రమంలో జమ్మికుంట బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫైనాన్షియల్ లీటరసీ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. బాలికల పాఠశాలకు చెందిన సోహిత అభినయ ,ఆశ్రిత, హనుమాన్ ఆకాష్ ఆర్థిక అవగాహన అంశాలను సృజనాత్మకంగా స్పష్టంగా వివరించినందుకు గాను ప్రధమ బహుమతి అద్దుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర సుధాకర్ ఏఐఎఫ్ ఇన్స్ట్రక్టర్ సాయి నీలిమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని వారిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే వారు మరింత ప్రయోజకులు అవుతారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ వారికి బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రైవేటు కు దీటుగా ఉత్తీర్ణత శాతాన్ని కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.



## యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు

**కరీంనగర్ జమ్మికుంట రహదారిపై ధర్నా రాస్తారోకో...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

రైతులకు యూరియాను మండలం యూనిట్ కాకుండా రైతు క్లస్టరు లేదా రెవిన్యూ గ్రామాల వారిగా ఆన్ లైన్ చేసుటకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూవీణవంక మండలంలో చల్లూరు గ్రామంలో యూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. తమకు యూరియా అందడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ రైతు యాప్ వల్ల రైతులకుఆన్ లైన్ ఇబ్బందుల వల్ల రైతులకు యూరియా దొరకటం లేదు.ప్రభుత్వం నూతనంగా యూరియా బస్తాల కోసం యాప్ ద్వారా ఆన్ లైన్ చేసుకుంటేనే యూరియా రైతులకు ఇస్తామని మండలం యూనిట్ గా పెట్టటం తొ ఆన్ లైన్ ఇబ్బందులు వల్ల బుకింగ్ కాక రైతులు అవస్థలు పడుతున్నారు.450బస్తాలుఆన్ లైన్ లో పెట్టిన ఒక నిమిషం లోపే యూరియా బుకింగ్ అయ్యి రైతులకు యూరియా దొరకటం లేదు.మండలంలో26గ్రామాల రైతులు ఫోన్లతో ఆన్లైన్ చేయటం వల్ల యూరియా నిల్వ లేనట్లు చూపిస్తుంది.దీనివల్ల యూరియా సమయానికి దొరకక రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి ఎదురైందని .కావున వెంటనే వీణవంక మండలంలో యూరియా ఆన్లైన్ యాప్ ను రైతు క్లస్టర్ వారిగా నమోదు కు అవకాశం కల్పిస్తే3, 4గ్రామాలు కాబట్టి రైతులకు అన్లైన్ బుక్ అయ్యి యూరియాదొరుకుతుంది.రైతుల బాధను అర్థం చేసుకొని జిల్లా కలెక్టర్,అధికార యంత్రాంగం,వ్యవసాయాధికారులు స్పందించి రైతు వేదిక క్లస్టర్ యూనిట్ లేదా రెవెన్యూ గ్రామాల వారిగా ఆన్ లైన్ రైతు యాప్ సవరించింతే యూరియా సులభంగా దొరుకుతుందని వెంటనే యాప్ మార్పిడి చేయాలని కోరారు.

## ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్

**ఇఫ్తార్ విందు ఇచ్చిన ఆరో వార్డు కౌన్సిలర్.. స్వర్ణలత నరేష్..**

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల దారు సలాం మసీదులో మొదటి శుక్రవారం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసిన వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్.పరమ పవిత్రంగా భావించే ముస్లింల ఆరాధ్యమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభమైన ఉపవాస దీక్షలో భాగంగా ఇటీవల నూతనంగా వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నికైన శ్రీపతి స్వర్ణలత నరేష్ ముస్లిం సోదరులతో కలిసి మొదటి శుక్రవారం సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల దారు సలాం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ దంపతులు మత పెద్దల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ముస్లిం సోదరులకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు అవసరం

**మండల విద్యాధికారి మంతెన హేమలత**

**న్యూ మిలీనియం హైస్కూల్ లో ఘనంగా 'స్పోర్ట్స్ ఫెస్ట్'**





**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హై స్కూల్ లో శనివారం "స్పోర్ట్స్ ఫెస్ట్ సంబరాలు . అత్యంత వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా న్యూ మిలీనియం హై స్కూల్, ప్లే స్కూల్ విద్యార్థులకు ఈ నెల 17 నుండి 20 వతేది వరకు వివిధి రకాల గేమ్స్ నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి ద్వితీయ బహమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత పాఠశాల చైర్మన్ మునిపట్ల తిరుపతి రెడ్డి బహమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి మంతెన హేమలత మాట్లాడుతూ విద్యార్థుల కు ఆటల పోటీలు నిర్వహించడం వలన వారిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత పెరుగుతుందని అంతేకాకుండా పట్టుదల నిబద్ధత పెరుగుతుందని తెలిపారు. పాఠశాల చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతో పాటు పిల్లలకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహిస్తామని దీని వలన పిల్లలు ఉత్సాహంగా సంతోషంగా క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తారని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాంకుండా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల పాటలు డాన్సులు చేస్తూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి విశ్వనాథ్ రెడ్డి ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఇంచార్జ్ తిరుపతిరెడ్డి తోపాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ లక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

**గ్రామాలను రక్షించేది గ్రామదేవతలే.. ప్రశాంత్ కుమార్**

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకుల గూడెం లో గల భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్లను మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామదేవతలే గ్రామానికి శ్రీరామరక్ష అని ఆ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం స్థానిక వార్డు కౌన్సిలర్లతో మాట్లాడుతూ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పని చేయాలని పార్టీలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్లు పొన్నగంటి రాము విష్ణు తిరుపతి తో పాటు బిట్ల తిరుపతి కుమార్ సతీష్ పలువురు గ్రామస్తులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో కోరపల్లి విద్యార్థుల ప్రతిభ...

**మండల స్థాయి బహుమతి గెలుచుకున్న విద్యార్థులు**

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్ట్ లో తమ ప్రతిభను చాటారు.శనివారం నాడు జిల్లా పరిషత్ హై స్కూల్ జమ్మికుంట లో జరిగిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన కోరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వి. శ్రీమాన్ తృతీయ బహుమతి పొందిన కె.కీర్తన లను జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పెండ్యం శ్రీనివాస్ ఉపాధ్యాయులు రవికాంత్ అభినందించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన కలిగి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని భవిష్యత్తులో ఉత్తమమైన సైన్స్ శాస్త్రవేత్తలు గా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. రాబోయే రోజుల్లో జిల్లాస్థాయిలో కూడా ఇదే విధంగా ఎంపికై రాష్ట్ర స్థాయిలో స్థానం పొందాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందిస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ఉపాధ్యాయుల గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని అన్నారు.

## అ అక్షరాకారంలో విద్యార్థులు .. మాతృభాషపై మమకారం



**మల్లాపూర్, ఫిబ్రవరి 21 (నినాదం) :**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మొగిలిపేట పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు అక్షరమాలలో తొలి అక్షరమైన 'అ' ఆకారంలో కూర్చొని మాతృభాషపై తమ అభిమానాన్ని చాటారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాతృభాష ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాల మూలం అని, చిన్ననాటి విద్య మాతృభాషలోనే ఉంటే బాగా అర్థమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, రాజేందర్, సుమిత్ర దేవి, మంజుల, రుచిత, సంధ్యలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ములుగు ప్రశాంత్ కుమార్ ను కృష్ణ కాలనీకి చెందిన వ్యాపారి నూక పున్నం జగదీశ్వర్ లు ఘన సన్మానం చేశారు. శనివారం వార్డులో పర్యటిస్తున్న వార్డు సభ్యులు దిడ్డి రాము తో పాటు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని వార్డుల్లో సమస్యలు ఉంటే వార్డు సభ్యులతో పాటు నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. జమ్మికుంట పట్టణాన్ని స్వచ్ఛ జమ్మికుంటగా ఉంచుదామని చెత్తను చెత్త ట్రాక్టర్లకు అందించాలని



కోరారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్రస్థాయిలో జమ్మికుంట పట్టణానికి మంచి పేరు ఉందని దాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కందాల రాం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లోనిపల్లి వద్ద రోడ్డుకు అడ్డంగా కందకం

**రెండు గ్రామాల మధ్య నిలిచిన ప్రజా రవాణా.. పట్టించుకోని అధికార యంత్రాంగం**

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21 (నినాదం):**

హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామ శివారులో రోడ్డుకు అడ్డంగా తవ్విన కందకం కారణంగా రెండు గ్రామాల మధ్య ప్రజా రవాణా స్తంభించింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థుల సమాచారం ప్రకారం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కొమురయ్య, గట్టయ్య అన్నదమ్ములు. వారి పొలం పక్కన గట్లనర్సింగాపూర్ గ్రామాన్ని కలుపుతూ వెళ్లే గ్రామీణ రహదారి ఉంది. ఈ రహదారిపై పైప్‌లైన్ వేసేందుకు అన్న కొమురయ్య కందకం తవ్వినట్లు తెలిపారు. రోడ్డును తవ్వడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని



తమ్ముడు గట్టయ్య అడ్డుకోవడంతో ఇరువురి మధ్య వివాదం చెలరేగింది. "రోడ్డు నాది, నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను" అంటూ అన్న గొడవకు దిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. దీంతో సమస్య మరింత ముదిరింది.

ఈ విషయంపై గ్రామ సర్పంచ్ మానస ప్రశాంత్ స్పందిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రోడ్డుపై తవ్విన కందకాన్ని వెంటనే పూడ్చాలని సూచించినప్పటికీ కొమురయ్య పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రస్తుతం బొల్లోనిపల్లి – గట్లనర్సింగాపూర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో రైతులు, విద్యార్థులు, అత్యవసర సేవలకు వెళ్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా రవాణాకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తిపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని రహదారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## నవ దంపతులకు టీవీ బహుమతిగా అందించిన శంభునిపల్లి సర్పంచ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం)**

జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామ సర్పంచ్ రాసపల్లి కోమల సదానందం నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఏ ఆడపిల్లకు పెళ్లి అయిన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారికి ఏదో ఒక అందించాలని ఒక మంచి ఉద్దేశంతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం గ్రామంలో సంజీవ్ దంపతులకు సుమారు 15 వేల రూపాయల విలువ గల టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తమపై విశ్వాసంతో గ్రామ ప్రజలు మమ్మల్ని సర్పంచ్ గా ఎన్నుకున్నారని వారికి కృతజ్ఞత పూర్వకంగా ఉండాలని ఒక సంకల్పంతో గ్రామంలోని ఏ ఆడపిల్లకు పెళ్లి జరిగిన తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం మాకు సహకరిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ చింతల రజిత మహేందర్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ కూలీల సమీకరణ కార్యదర్శి బాధ్యత

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, ఫిబ్రవరి 21(నినాదం):** జిల్లాలో అమలవుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్ లక్ష్యము సాధించడంలో వెనుకబడిన మండలాలు వారం రోజులలోపు ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీల సమీకరణ ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి భాధ్యత అని, ఈ విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అలసత్వం వహించరాదని, అదేవిధంగా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతున్న నర్సరీ లలో 100% బ్యాగ్ ఫిల్లింగ్, మరియు విత్తనాల డిబ్లింగ్ జరగాలని, ఈ విషయంలో సంబంధిత మండల పంచాయతీ అధికారి, మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,తగు శ్రద్ధ వహించాలని అన్నారు.





మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం క్రింద మంజూరి చేయబడి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టబడిన పనులన్నీ, వెంటనే మొదలుపెట్టాలని, మరియు ఇప్పటికే పూర్తయిన పనులన్నింటినీ, ఆన్లైన్లో కంప్లీట్ అని చూపించాలని, అందరూ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లను, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లను, మరియు జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ ,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారి,నిర్వాహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వాయక ఇంజనీర్, మండలాల నుండి ప్రోగ్రాం అధికారులు,మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులు, మరియు అదనపు ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ ఫిబ్రవరి 21(నినాదం):** జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న ల్యాబ్ టెక్నీషియన్స్ జిల్లా యూనియన్ ఏర్పారుచుకోవడం జరిగింది. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో నూతన ల్యాబ్ టెక్నీషియన్స్ ఎన్నికైన అభ్యర్థులు, జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ప్రాంగాణంలొ సమావేశం నిర్వహించి, నూతనంగా అసోసియేషన్ జిల్లా బాధ్యులను ఎన్నుకోవడం జరిగింది.

**జిల్లా బాధ్యులు..**

ప్రెసిడెంట్ : బొల్లం శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి: గాండ్ల మురళీకృష్ణ. ఉపాధ్యక్షులు: ధరావత్ కృష్ణ. ఉపాధ్యక్షులు: కమటం ప్రేమ్ సాగర్. పబ్లిసిటీ అడ్వైజరి మెంబర్ : ఎస్.కె అక్బర్ పాష. ట్రెజరర్ : భానోత్ బాలు. ట్రెజరర్ : కోలు మధుసూదన్. మరియు ఈసీ మెంబర్స్ ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా నేను మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ ప్రభావం..
# విద్యార్థులకు అవగాహన




**కమలాపూర్ ఫిబ్రవరి 21 (నినాదం) :** మండల కేంద్రంలో గల విశ్వ భారతి పాఠశాలలో సెల్ ఫోన్- విద్యార్థుల పై ప్రభావం అనే అంశంపై శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని స్థానిక ఎస్సై మధు జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సిఐ పి నవీన్, ఎస్సై దిలీప్, విద్యార్థులకు సెల్ ఫోన్ వల్ల కలిగే లాభాలు, నష్టాలు , సైబర్ సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పై విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఇంజపురి మదు, కరస్పాండెంట్ ఇంజపురి రాజు, స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్,ఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రూప, మమత, శిరీష, రమేష్, మల్లిక,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు..
## నాణ్యమైన భోజనాన్ని అందించాలి
### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ



**అమరచింత, ఫిబ్రవరి 21, (నినాదం):** విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే రాఘవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మధ్యాహ్నం భోజనాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు తో కలిసి పరిశీలించారు. కే .రాఘవ జిల్లా కమిటీ సభ్యుల రమేష్ మాట్లాడుతూ అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదేవిధంగా విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తినేటప్పుడు సరైన డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల విద్యార్థులు బయట ఎండకు కూర్చొని తింటున్నారని ఆరోపించారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం డైనింగ్ హాల్ నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని డైనింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలో ఎక్కడ పడితే ఎక్కడ చెత్త చెదారం ఉంది కుక్కలు పందులు వస్తున్నాయని, తక్షణమే పై సమస్యలన్నీ కూడా స్పందించి సమస్యలు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రమేష్, సంజయ్, వెంకటేష్, పాల్గొన్నారు.

## భవిష్యత్‌ను మార్చే శక్తి విద్య ఒక్కటే



**నూతనకల్,ఫిబ్రవరి 21 (నినాదం):** విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం,క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని శనివారం మండల కేంద్రంలోని యుపిఎస్ సోమ్లతండా పాఠశాలలో సర్పంచ్ దీపా శంకర్ సందర్శించి మాట్లాడారు..తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించే విధంగా ఆలోచన చేయాలని కార్పొరేట్ స్థాయి పాఠశాలల కన్నా ప్రభుత్వ బడులు తక్కువేమి కాదని విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.నేను మీలాగే విద్యార్థి దశ నుంచి ఉన్నత చదువులు చదివి రాజకీయంలో అడుగు పెట్టానన్నారు.ప్రజాసేవ కోసం ప్రజలు తనను సర్పంచిగా గెలిపించాలని తెలిపారు.విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ఆ దిశగా కష్టపడి ఉన్నంత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీదేవి,ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు,అంగన్వాడి టీచర్లు భారతి,కమల, విద్యార్థులు,తల్లిదండ్రులు,ఆయా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపడమే సీఎం లక్ష్యం






## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 'సిఎం కప్ 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా' టోర్నమెంట్‌ను శనివారం ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు క్రమశిక్షణతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ అందరినీ ఆకట్టుకుంది.ఈ టోర్నమెంట్‌లో హన్మకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఖమ్మం, మంచిర్యాల, ములుగు, మేడ్చల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వరంగల్, వనపర్తి సహా పలు జిల్లాల జట్లు పాల్గొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 మందికి పైగా మహిళా, పురుష క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభను చాటుకోనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ప్రజా ప్రభుత్వ హయాంలో క్రీడలకు బడ్జెట్లో రూ.700 కోట్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల కోసం, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు, మెస్ చార్జీలను కూడా ప్రజా ప్రభుత్వంలో పెంచినట్లు ఆయన గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు, దేశానికి పేరు తెచ్చే విధంగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలపై దృష్టి సారించి ఉన్నతంగా రాణించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా వనపర్తిలోనే చదువుకొని ఇక్కడే ఆటలు ఆడుకున్నారని, ఆయన స్వయంగా క్రీడాకారుడని విద్యార్థులకు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడమే ఈ సిఎం కప్ క్రీడల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సెపక్ తక్రా అనేది చాలా ఆసక్తికరమైన క్రీడ అని తెలిపారు. ఈ క్రీడలో బాగా రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రారంభమైన సెపక్‌తక్రా మ్యాచ్ ను ముఖ్య అతిథులు తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన హరిప్రసాద్ అనే యువకుడిని కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సెపక్‌తక్రా రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మాతృభాషలో మాట్లాడనీయాలి



**మిర్యాలగూడ ఫిబ్రవరి 21 (నినాదం ):** ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు ఇంట్లో బడిలో తమ తల్లి భాషలో మాట్లాడే స్పందించే అవకాశం ఇవ్వాలని మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా యుపిఎస్ గాంధీ పార్క్ లో హెడ్మాస్టర్ కురువ నాయక్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఎంఈఓ ధర్మానాయక్ అన్నారు మాతృభాషా దినోత్సవ సందర్భంగా పిల్లలు తమ తల్లి భాషల్లో మాట్లాడడం అవును అవమానకరం కాదని విధిగా బడిలో ఇంట్లో తల్లి భాషలోనే మాట్లాడాలన్నారు. బడులన్నీ ఇంగ్లీష్ మీడియంగా మారడం వల్ల విద్యార్థుల్లో మాతృభాష పట్ల అవగాహన సన్నగిల్లిందని టీచర్లు పిల్లల్లో తల్లి భాష పట్ల మమకారాన్ని పెంచడానికి ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివించడం ప్రార్ధనలో చాలా విషయాల్లో చర్చించడం పద్యాలు పాటలు చెప్పించడం నిరంతరాయంగా చేయాలని ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషలోని అద్భుతమైన కథల పుస్తకాలను ఇతర బాల సాహిత్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ముందస్తు కవలల దినోత్సవ వేడుకలు



**కోదాడ, ఫిబ్రవరి 21 (నినాదం):** కోదాడలోని జయ పాఠశాల యాజమాన్య ఆధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ కవలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కవలలకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలవేరు వేణు మాట్లాడుతూ..ఎ ఒకే రూపంతో జన్మించిన కవలలను గుర్తించడం కష్టమని, వారిలో ప్రేమాభిమానాలు ప్రత్యేకమని తెలిపారు. కవలల ప్రత్యేకతను గౌరవించేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ పాఠశాలలో ఆరు జతల కవల విద్యార్థులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవలల తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు చలిగంటి రామారావు, చలిగంటి లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పలు సంక్షేమ పథకాలు

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21 (నినాదం) :** దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీలో భాగంగా 40 ఉచిత త్రిచక్ర స్కూటీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై లబ్ధిదారులకు స్కూటీలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ముందుకు సాగేందుకు స్వయం ఉపాధి, విద్య, ఉపాధి అవకాశాల కోసం రవాణా సౌకర్యం చాలా అవసరమని, ఈ త్రిచక్ర స్కూటీలు వారికి రోజువారీ జీవనంలో పెద్ద ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ వాహనాలను జాగ్రత్తగా వినియోగించుకొని స్వావలంబన సాధించాలని సూచించారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలో ముందంజలో ఉందని తెలిపారు. సమాజంలో వారు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అవసరమైన వారికి మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ఈరోజు అర్హులైన దివ్యాంగులకు 40 త్రి చక్ర స్కూటీలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యాప్‌ను ఎత్తివేసి రైతులకు సరిపడా యూరియా అందించాలి




**మిర్యాలగూడ ఫిబ్రవరి 21(నినాదం) :** యాప్‌ను ఎత్తివేసి రైతులకు సరిపడా ఏరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రంగారెడ్డి మాట్లాడుతూ పొలాలు పొట్టదశలో ఉన్నాయని ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నారని ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను ప్రవేశపెట్టారో వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావలసినంత యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి రైతులకు యూరియా కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాలతో ధన బలం తో గెలిచారని విమర్శించారు. నైతిక విలువలు లేవని తప్పుడు పద్ధతులతో వ్యాపార దృక్పథంతో ఉన్న వారిని ప్రజలు గెలిపించారని ఆయన అన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వారిని గెలిపించాలని, రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో సేవ చేసే వారికే అవకాశం ఇవ్వాలని రంగారెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, పాండు, సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ కార్యదర్శి జగదీష్ చంద్ర, సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి, రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

## పేదల సొంతింటి కల
# నెరవేర్చడమే లక్ష్యం




**నూతనకల్, ఫిబ్రవరి 21 (నినాదం):** ఇళ్లులేని నిరుపేద సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీడీవో సునీత అన్నారు.మండల పరిధిలోని శనివారం బక్క హేమ్లతండా పాతులోత్ మధు మౌనిక ఇంటి గృహప్రవేశం చేశారు.సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ..తండాలో ఇళ్లులేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. లబ్ధిదారులు బేస్ మెంట్ గాని,గోడలు గాని,స్లాబ్ గాని, నిర్మాణం పూర్తి చేసుకుంటే అధికారుల కోసం ఎదురు చూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్ లో అప్లోడ్ చేసిన కూడా డబ్బులు లబ్ధిదారులు ఖాతాలో వేయడం జరుగుతుందన్నారు.ఈనాటి కార్యక్రమంలో ఏఈ కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,ఉప సర్పంచ్ సురేందర్,వార్డు మెంబర్లు చందు,జలంధర్,గ్రామ శాఖ అధ్యక్షుడు మంగ్త,మోహన్, కృష్ణ,సోమ్లా,రవి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ చిన్నారులకు
# పురస్కారం




**కోదాడ, ఫిబ్రవరి 21 (నినాదం):** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని మూడు నిమిషాల నిడివిలకు చిత్రాల పోటీలో కోదాడ పట్టణానికి చెందిన చిన్నారులు కోటమర్తి ధ్రువ రాఘవేంద్ర, పాలకుర్తి శ్రీ వర్ణికలు నటించిన లఘు చిత్రాలకు పురస్కారం లభించింది... ఈ మేరకు శనివారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు కవుల మహాసభలో శాలువా ప్రశంస పత్రంతో సత్కరించారు.. దీంతోపాటు కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ నవలా రచయిత్రి శ్రీమతి కోటమర్తి రాదా హిమబిందులు కూడా ఘనంగా సత్కరించారు.. పురస్కారాలు అందుకున్న ధ్రువ రాధా హిమబిందు మనవడు అవ్వడం ఇద్దరు ఒకే వేదికపై సత్కారం పొందటం విశేషం. కాగా ఈ పురస్కార పోటీకి 375 ఎంట్రీలు రాగా 13 లఘు చిత్రాలు ఎంపికయ్యాయి.

## సొంత నిధులతో
## హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



**అమరచింత, ఫిబ్రవరి 21, (నినాదం) :** వనపర్తి జిల్లా అమరచింత మండలం లోని ధర్మపురం చంద్రఘడ్ గ్రామాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లను శనివారం ప్రారంభించారు.రూరల్ అధ్యక్షులు కిష్టం పల్లి సర్పంచ్ మల్లారెడ్డి కార్యదర్శి సురేందర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ లక్ష్మీకాంతరెడ్డి తన సొంత నిధులతో గ్రామాల అభివృద్ధి చేయడం చాలా సంతోషకరమైన విషయం మని ఇతర పార్టీలో ఉన్న నాయకులూ గెలిస్తేనే అభివృద్ధి పనులు చేస్తామని చెప్పి నాయకులు ఉంటారు. కానీ గెలిచిన ఓడిన పదవిలో ఉన్నా లేకున్నా అమరచింత మండల అభివృద్ధి ధ్యేయంగా పర్యటిస్తున్న నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యక్షురాలు మంగ లావణ్య మాట్లాడుతూ అమరచింత అభివృద్ధికి ఎంపీడీకే అరుణ నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి వైపు ప్రయాణించాలని లక్ష్మీకాంత్ రెడ్డి తన సౌజన్యంతో ఇంకా ఎంత అభివృద్ధి పనులు చేసి తన ఆధ్వర్యంలో పార్టీ ఎంతో అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా ప్రజాభివృద్ధి కూడా జరగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు,భూర్జ్ బీమ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కురువ హరీష్, చంద్ర ఘడ్ ఉపసర్పంచ్, నరసింహ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ రద్దు



**కోదాడ, ఫిబ్రవరి 21 (నినాదం):** కోదాడ గాంధీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ సూర్యపేట జిల్లా కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ఉద్యమానికి జిల్లా కమిటీ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్‌గా ఏపూరి రాజు మాదిగను నియమించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సూరేపెల్లి దాసు మృతి బాధాకరం



**కోదాడ, ఫిబ్రవరి 21 (నినాదం):** అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సూరేపెల్లి దాసు మృతి పట్ల గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు గోపతి లలిత తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాసు గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేసిన నాయకుడని గుర్తుచేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ విభేదాలు ఉంటాయని, అనంతరం గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో సహృదయ వాతావరణాన్ని నెలకొల్పుతున్న సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని తరలింపునకు ప్రయత్నాలు

**నూతన భవనాన్ని పరిశీలించిన**
**వైస్ చైర్మన్ అప్పాల గణేష్, కమిషనర్**





**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 21.( నినాదం):** నిర్మల్ మున్సిపల్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయ వెనుక భాగంలో ఉన్న భవనాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డీఈ హరిభువన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయం నిర్వహిస్తున్న పాత భవనం శిథిలావస్థకు చేరడంతో, వర్షాకాలంలో భవనం కారడం, పెచ్చులు ఊడిపడుతుండటంతో సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని కార్యాలయాన్ని కొత్త భవనంలోకి మార్చాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన భవనంలోని గదులు, వసతులను పరిశీలించిన అధికారులు, అక్కడ చేపట్టాల్సిన అవసరమైన మరమ్మతులు, చేయాల్సిన మార్పులపై సమీక్షించారు. పాలనా సౌలభ్యానికి అనుగుణంగా వివిధ విభాగాల ఏర్పాటుపై చర్చించి, త్వరితగతిన పనులు పూర్తి చేసి కార్యాలయాన్ని తరలించాలని అధికారులకు సూచించారు. ?అంతేకాకుండా, నూతన భవనంలో ప్రజలకు అవసరమైన కనీస వసతులు, పార్కింగ్ సౌకర్యం, తాగునీటి సదుపాయం ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవనం లోపల, బయట అవసరమైన రంగులు వేయించి, విద్యుత్ వైరింగ్‌ను సరిచేయించి వీలైనంత త్వరగా కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపు గోపి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ**
**ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలి**



**పెద్దపల్లిరూరల్, ఫిబ్రవరి21(నినాదం):** పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని,జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని, ఆర్టిసి బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. జావా వెబ్ డెవలప్‌మెంట్,పైథాన్,సీ, సీ౦౦,హెచ్.టి.ఎం.ఎల్,సీ. ఎస్.ఎస్, జావాస్క్రిప్ట్,టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్ ౘ బిల్లింగ్, ఆప్టిట్యూడ్,రీజనింగ్,సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామీణ యువతకు నూతన అవకాశాలు

**స్వయం ఉపాధి దిశగా ముందడుగు**

**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 21(నినాదం):**గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తూ, యువతను స్వయం ఉపాధి వైపు దారితీసే లక్ష్యంతో రీసేట్ పెద్దపల్లి 2026--27 ఆర్థిక సంవత్సరానికి విస్తృత శిక్షణా కార్యక్రమాలను ప్రకటించింది.ఈ మేరకు డైరెక్టర్ రాకేష్ పరిష వివరాలు వెల్లడించారు.గ్రామీణ యువతలో నైపుణ్యాభివృద్ధి చేసి, స్వంత వ్యాపారాలను ప్రారంభించేలా ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.మగ్గం వర్క్, క్రియేటివ్ జ్యువెలరీ,బ్యూటీ పార్లర్, ఫోటోగ్రఫీ ౘ వీడియో గ్రఫీ,సీసీ కెమెరా సర్వీసెస్ వంటి ఆధునిక మరియు సంప్రదాయ రంగాల్లో శిక్షణ ఇవ్వబడనుంది.అదనంగా కార్ డ్రైవింగ్,ఫాస్ట్ ఫుడ్ స్టాల్,పాపడ్--పికిల్స్ ౘ మసాలా పౌడర్ తయారీ వంటి ఉపాధి ఆధారిత కోర్సులు కూడా అందుబాటులో ఉంటాయి.ప్రత్యేక వర్గాల కోసం జనరల్ ఈ.డి.పి, (వికలాంగులకు) పి.ఎమ్ఈ.జీ.పి.బి.సి షాప్ కి శిక్షణలు నిర్వహించడం విశేషం.ఈ కోర్సుల ద్వారా బ్యాంకు రుణాలు,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వ్యాపార ప్రణాళికలు రూపొందించడం లో మార్గదర్శనం అందించబడుతుంది.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అవసరమైన పత్రాలతో సంస్థను సంప్రదించాలి.మరిన్ని వివరాలకు 93922 21907 నంబర్‌కు కార్యాలయ సమయాల్లో సంప్రదించవచ్చు.గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని డైరెక్టర్ రాకేష్ పరిష పిలుపునిచ్చారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ హెచ్చరిక**



చెన్నూరు ఫిబ్రవరి 21(నినాదం): మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో పత్రికా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇటీవలే క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన అల్లర్ల పైన బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చెన్నూరు కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు నీ వెనకే ఉన్న వ్యక్తి ఒక మహిళా కానిస్టేబుల్ పైన చేయి వేస్తుంటే నువ్వు చూస్తూ ఉన్నావే కానీ ఏమి అనలేదు నువ్వు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని తెలిపిన కాంగ్రెస్ నాయకులు... మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీ కృష్ణ తమ ఎక్స్ అఫిషియో ఓటు హక్కును వినియోగించుకోవడానికి వస్తే వారిపైన దాడులు చేసిన బాల్క సుమన్ కు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదు గత మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేసి ఎన్నికలే లేకుండా చేసిన ఘనత సుమన్ ది ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిగేలా చూసిన ఘనత మా మంత్రి వివేక్ వెంకటస్వామి గారికి దక్కిందని పేర్కొన్న కాంగ్రెస్ నేతలు... బీ ఆర్ ఎస్ నాయకులు కానీ, బాల్క సుమన్ కానీ మరోసారి మా మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీ కృష్ణ గారిపైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు... కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు...

## అధికారులు.. కళ్ళు తెరిచి చూడనివ్వండి



**మంచిర్యాల, ఫిబ్రవరి 21(నినాదం):** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, విగ్రహాలకు ముసుగులు, గోడలపై ఉన్న రాతలు తొలగిస్తారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొలగించాలి. కానీ ఎన్నికల కోడ్ ముగిసిన రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొలగించలేదు. సీసీసీ కార్నర్ వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ముసుగు తొలగించలేదు. శనివారం సాయంత్రం నినాదం క్లిక్ మనిపించింది. ముసుగు తొలగించకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ముసుగు తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంథనిలో కోతులు వీరంగం

**భయాందోళనలో ప్రజలు**



**మంథని ఫిబ్రవరి 21 (నినాదం) :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లిలో శనివారం కోతుల దాడిలో అంబటి రాజు అనే వ్యక్తిపై కోతులు తీవ్రంగా దాడి చేసి గాయ పరిచాయి. రాజు ఉద'యం ఇంటి ప్రాంగణంలో తను ఏదో పనిలో నిమగ్నమై ఉండగా కోతుల మంద అకస్మాత్తుగా మూకుమ్మడి దాడి చేశాయి.ఈ ఘటనలో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని చికిత్స నిమిత్తం మంథని ఆసుపత్రికి తీసుకెళ్లారు.మంథని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు బయటికి రావాలంటే కోతుల బెడుతతో జంకుతున్నారు. సదరు మున్సిపాలిటీ యంత్రాంగం నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామల అభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర కీలకం





**ఎంపీడీవో దివ్య దర్శన్ రావు**
**వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం**
**సర్టిఫికెట్లు ప్రధానం చేసిన ఎంపీడీవో**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 21(నినాదం):** గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యులే కీలకమని ఎం పీడీవో దివ్య దర్శన్ రావు వార్డు సభ్యులకుపిలు పునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేసేందు కు కృషి చేయాలని అన్నారు. శనివారం సుల్తానా బాద్ మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాల యంలో గత ఐదు రోజులుగా వార్డు సభ్యుల శిక్ష ణ విజయ వంతంగా పూర్తయింది.మొదటి బ్యాచ్లో 14 గ్రామాల కు చెందిన 122 మంది వార్డు స భ్యులు హాజరయ్యారు. చివరి రోజు హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమంలో తె లుసుకున్న విషయాలన్నింటినీ గ్రామాల అభివృ ద్ధి కొరకు వార్డు సభ్యులు ఉపయోగించాలని, గ్రా మ పంచాయతీ పాలనలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వము నుండి వచ్చే సం క్షేమ పథకాలు ప్రతి పేద వ్యక్తికి అందేలా వార్డు స భ్యుల బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రా మాల అభివృద్ధి తోనే దేశం అభివృద్ధి చెందుతుం దని గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమ స్యలు గ్రామపంచాయతీ గ్రామసభలో చర్చించి పరిష్కారం చూపాలని తెలిపారు. శిక్షణ కార్యక్ర మం ముగింపు సందర్భంగా శిక్షణకు హాజరైన వార్డు సభ్యులను ఉపసర్పంచులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మౌనిక , కాట్నపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఓగుల పూజ, శిక్షకులు సాగర్ ,రణధీర్, శివ , సురేష్ సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**మంథని టౌన్ ఫిబ్రవరి 21 (నినాదం):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఐక్యూయేసి, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా విచ్చేసిన తెలుగు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రంగి కమల మాట్లాడుతూ విద్యార్థులలో మేధో వికాసం జరగాలంటే మాతృభాష వల్ల సాధ్యమని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఆనంతరం ఆమెను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, కళాశాల పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండెల. మారుతి , అధ్యాపకులు అమర్నాథ్,ముకుందం ఫర్జానా , రజిత , దుర్గం కృష్ణ, శేఖర్ ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.21 లక్షల నిధులు మంజూరు

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి,(తానూర్)ఫిబ్రవరి21 (నినాదం):** తానూర్ ప్రభుత్వ జూనియర్ కళశాల కు 21 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.ఇంటిగ్రెటెడ్ సైన్స్ మాథ్స్ ల్యాబ్ కు ఈ నిధులు మంజూరైనట్లు చెప్పారు.సమగ్ర శిక్ష అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.విద్యార్థుల కు ఆధునిక టెక్నాలజీ తో ల్యాబ్ లను రూపొందించేందుకు ఈ నిధులు విడుదల చేసిందన్నారు..

## గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు

**ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ చైర్మన్**
**బిఎం వినోద్ కుమార్**




**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి21 (నినాదం):** గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తిసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపక ల్పనకు సంబంధించి సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే కమిటీ, నిర్మల్ జిల్లాలో పర్యటించిందని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉన్నాయని, గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు ఆయా దేశాల చట్టాలు, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. లైసెన్సులు కలిగిన ఏజెన్సీల ద్వారానే కార్మికులు విదేశాలకు వెళ్లేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున 'టామ్ కామ్' ద్వారా కార్మికులకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించబడతా యని, దీనిపై గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలలో సమస్యల్లో చిక్కుకున్న కార్మికులకు సహాయ సహకారాలు అం దించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జిల్లాలో వినూత్నం గా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గల్ఫ్ కార్మికుల సహాయార్థం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న పలువురు కార్మికులను కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి రప్పించగలి గినట్లు వివరించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కా రం కొరకు, సంబంధి ంచిన వివిధ శాఖ లు సమన్వయంతో పని చేస్తూ కృషి చేస్తున్నాయని తెలి పారు. ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ బృందాన్ని, అధికారు లని పలువురు శాలువాలతో సన్మానిం చారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1 వరకు ఈ-స్కూటర్ కై దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు**

**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 21(నినాదం):**మైనారిటీ శాఖ ద్వారా ఈ-స్కూటర్ కోసం అర్హులైన మైనారిటీ అభ్యర్థులు మార్చి 1 నాటికి ఆన్లైన్లో తమ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడులి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల సంక్షేమం కోసం 2025-26 సంవత్సరంలో ఆర్థిక సహాయ కింద నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన మరియు పార్శీ) యువత (పురుషులు) సాధికారత కోసం ఇ-స్కూటర్లు పంపిణీ చేయుటకు స్వయం ఉపాధిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించిందని అన్నారు.పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన మైనారిటీ నిరుద్యోగ యువత (పురుషుల) కు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లక్షా 50 వెల రూపాయల విలువగల ఈ-స్కూటర్ 80% సబ్సిడీతో అందిస్తామని అన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన అభ్యర్థులు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డుతో మార్చ్ 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని,వీరికి 21 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని,అభ్యర్థి 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, కుటుంబంలో ఒకరికి మాత్రమే పథకం అందుతుందని,అభ్యర్థికి ఆర్టిఏ జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ఉబర్,రాపిడో,ఓలా,ఇతర సర్వీస్ ప్రొవైడర్లతో క్రమం తప్పకుండా పనిచేస్తానని దరఖాస్తుదారు స్వీయ ప్రకటన కలిగి ఉండాలని, దరఖాస్తుదారుడి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు రూ.1.5 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలకు రూ.2 లక్షలు మించకూడదని,ఈ-స్కూటర్ తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ హామీ కింద ఉండాలని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ యొక్క ఏ పథకం నుండి తాను ప్రయోజనం పొందలేదని దరఖాస్తుదారు స్వీయ ప్రకటన, డ్రైవింగ్ లైసెన్స్ పై ఎటువంటి కేసు ఉండకూడదని తెలిపారు.ఈ-స్కూటర్ పథకం కోసం దరఖాస్తులను 01.03.2026 నాటికి కార్పొరేషన్ పోర్టల్ ష్ట్రజూం:7/స్త్రశీఏఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఊఅ/ లో నమోదు చేసుకోవాలని, ముఖ్యమైన పత్రాలను ఆన్.లైన్ దరఖాస్తుతో పాటు సంబంధిత ఎంపిడిఓ/ మున్సిపల్ కమిషనర్ కార్యాలయములో సమర్పించాలని కావున అర్హత కలిగిన మైనారిటీలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము,రూమ్ నెం.232,ఫస్ట్ ఫ్లోర్,ఐ.డి.ఓ.సి,పెద్దపల్లి నందు సంప్రదించగలరు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పట్టపగలు కత్తితో దారుణ హత్య

**సెంటినరీ కాలనీలో ఘటన**



**మంథని ఫిబ్రవరి 21( నినాదం) :** పెద్దపెల్లి జిల్లా రామగిరిమండల కేంద్రంలో శనివారం మొలుగూరి కొమురయ్య అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సెంటినరీ కాలనీ కమ్యూనిటీహాల్ లో జరుగు తున్న పెళ్ళికి నారాయణపూర్ కు చెందిన కొమురయ్య తమ్ముడు హాజరవగా పాత కక్షలతో వారి సమీప బంధువు ఆయనపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడ్డాడు. మధ్యలో దూరి అడ్డుకునే ప్రయత్నం చేసిన కొమురయ్యకు కత్తిపోటు పడటంతో మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జడ్జి దుర్గం గణేశ్**




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 21(నినాదం):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయసేవాదికారా సంస్థ ఆ ధ్వర్యంలో మండలంలోని గట్టేపల్లి గ్రామంలో న్యా య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గ ణేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై అవగాహన క ల్పించాలనే ఉద్దేశంతో పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. రాజీ మార్గంలో ఇరు వర్గాల కేసులను లోక్ అదాలత్ లలో పరిష్కరించుకోవచ్చిని తెలిపారు.ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, న్యాయవాది కోడం అజయ్, సర్పం చ్ దేవేందర్, ఉప సర్పంచ్ గుర్రం రేణుక, గ్రామ కార్యదర్శి మీనా, వార్డు సభ్యులు లక్ష్మణ్, సంతో ష్, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యానికి ప్రజా ప్రతినిధులే పునాదులు ఎంపీఓ గోవర్ధన్



**నిర్మల్ ప్రతినిధి,(దిలావర్ పూర్) ఫిబ్రవరి 21( నినాదం):** మండల కేంద్రం: “గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి మరియు పారదర్శక పాలనలో వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకం. మీ బాధ్యతలను మీరు తెలుసుకున్నప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది” అని మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) గోవర్ధన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ముగిసిన ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.

**అవగాహనతోనే అభివృద్ధి:**

ఈ సందర్భంగా ఎంపీఓ గోవర్ధన్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 17 నుండి 21 వరకు జరిగిన ఈ మొదటి బ్యాచ్ శిక్షణలో పాలనాపరమైన మెళకువలను నేర్పించడం జరిగిందన్నారు. “గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు, వాటి వ్యయం, రికార్డుల నిర్వహణ మరియు పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి” అని ఆయన సూచించారు. నిష్ణాతులైన సెక్రటరీలతో శిక్షణ ఇప్పించడం వల్ల క్షేత్రస్థాయి సమస్యలపై సభ్యులకు పూర్తి అవగాహన వచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**బాధ్యతాయుత పాలన**

ఎంపిడీఓ అరుణరాణి గారి పర్యవేక్షణలో జరిగిన ఈ శిక్షణ ద్వారా సభ్యులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ ముగిసిన అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేస్తూ, కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా, ఇక్కడ నేర్చుకున్న విషయాలను గ్రామాల్లో అమలు చేయాలని కోరారు. ఈ ముగింపు వేడుకలో ఉపసర్పంచ్ నడుకుడ సుఖేష్, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, ప్రవళిక, సంధ్యారాణి, ఆకాష్ నాయక్, స్వాతి మరియు టీఓటీలు శ్రావణ్, సునీల్, కిరణ్, రాకేష్‌లతో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## సుద్ద ముక్కపై తెలుగు తల్లి ప్రతిమ

**కోదాడ, ఫిబ్రవరి 21(నినాదం):**
కోదాడకు సూక్ష్మ కళాకారుడు నరేష్ చారి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకుని సుద్దముక్కపై తెలుగు తల్లి ప్రతిమను చెక్కాడు. గతంలో బియ్యం గింజలు, పెన్సిల్ మొనలపై కళాఖండాలను సృష్టించి ఆయన ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. నరేష్ చారి సృజనాత్మకతను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ సూక్ష్మ కళాఖండం ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. కళాకారుడికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని పలువురు కోరుతున్నారు.

# మంచిర్యాలను నెం.1గా తీర్చిదిద్దుతా

## తొలి మేయర్ ధర్ని మధూకర్.. నేడు పదవీ బాధ్యతలు స్వీకరణ

**మంచిర్యాల, ఫిబ్రవరి 21(నినాదం):**
చేసేదే చెప్తాడు చెప్పిందే చేస్తాడు. ప్రజల సమస్యలు నిత్యం తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు. దీంతో 32 డివిజన్ ప్రజలు కార్పొరేటర్ గా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశీస్సులతో మేయర్ అయ్యారు. ఆయనే మంచిర్యాల కార్పొరేషన్ తొలి మేయర్ మధుకర్. ప్రజల ఆశీర్వాదమే తనకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో నాకు ఈ అవకాశం వచ్చిందని పేర్కొనారు. ఆదివారం మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించనున్న మేయర్ తో నినాదం ముఖాముఖి నిర్వహించడం జరిగింది.







**తెలంగాణాలో నెం.1 గా తీర్చిదిద్దుతా..**
మంచిర్యాల కార్పొరేషన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణాలో నెం.1 గా తీర్చి దిద్దుతానని మేయర్ ధర్ని మధూకర్ పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉండి నిరంతరం వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సామాజిక భవనాలు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీలు, రోడ్లు, రహదారుల విస్తరణలకు నిదులు వెచ్చిస్తాం. డంపింగ్ యార్డు సింగరేణి స్థలంలో ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతా. వరదకాలువలు లేక లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్లతో కలిసి డివిజన్లో పర్యటించి మురుగు ముప్పు ప్రాంతాలను గుర్తించి పరిష్కారం దిశగా అడుగులేస్తాం. విద్యుద్దీపాలు లేని ప్రాంతాలను గుర్తించి రాత్రి పూట అందకారం నెలకొనకుండా చూస్తాం. మురుగుకాల్వలు కబ్జాకు గురికాకుండా కార్పొరేటర్ల సహయంతో ఆక్రమణలు తొలిగిస్తాం. కొతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో కౌన్సిల్ తీర్మానంతో నియంత్రణ చర్యలు చేపడుతాం. పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. సీసీసీ కార్నర్ నందు మూత్రశాలలు ఏర్పాటు చేస్తాం. అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం. సింగరేణి కార్మికులు, రిటైర్మెంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే మార్గదర్శకంలో ముందుకు సాగుతాం....**
మంచిర్యాలలో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తామని తెలిపారు. కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా డివిజన్లను అభివృద్ధి చేస్తాం. సంబంధిత కార్పొరేటర్లతో చర్చించి ప్రతిపాదనలు రూపొందిస్తాం. నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు



## ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

### ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష..

**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం)**
జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు, భూసేకరణ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు రిజర్వాయర్, మోతే ప్రాజెక్టు కెనాల్స్, గౌరవెల్లి రిజర్వాయర్ కెనాల్స్ చొక్కా రావు ఎత్తిపోతల పథకం పనులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అదనపు పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి భూ సేకరణ ఎంత వరకు పూర్తయింది.. అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పనుల పురోగతి స్పీడ్ అప్ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని వాటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భూ సేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టి ప్రాజెక్టుల పనులు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ విషయంలో జాప్యం ఎక్కడా జరగకుండా త్వరగా చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అదనపు పనులు కెనాల్స్ నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని ఆ దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తపెల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణకు సంబంధించి 58 కోట్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మేరకు నిర్వాసితులకు త్వరగా చెక్కులు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆర్డిఓ లు, అధికారులను ఆదేశించారు. తద్వారా కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు ముందుకు సాగుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు ఇరిగేషన్ శాఖ ఈఈలు రఫిక్, సంతు ప్రకాష్, డిఈ ప్రశాంత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచి పనులు చేస్తే భగవంతుని ఆశీస్సులుంటయ్

## భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలకు కృషి చేస్తా: శాసనసభాధిపతి గడ్డం ప్రసాద్‌కుమార్


**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , దేవాలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.







## భార్యపై ప్రేమను చాటుకున్న నిక్



తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న 'ద బ్లఫ్' సినిమాలోని 'బ్లడీ మేరీ' పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి ద ష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం. నిక్ జోనస్ దానిని ధరించడం ద్వారా ఒక సరికొత్త చర్చకు తెరలేపారు.

NINADAM CINEMA



## రూమర్లపై మీనా కౌంటర్


తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ " అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.

## కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది



'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!

## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ



ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక ధక, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాకడ్రోప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది.

## అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్-ఉపాసన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చాలా నెలల తర్వాత ఒకే ఫ్రేమ్‌లో మెరిశారు. అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా బన్నీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులు సందడి చేశారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో బన్నీ – చెర్రీ కలిసి దిగిన ఓ పిక ఇప్పుడు సోషల్ మీడియాను షేక చేస్తోంది. ఈ 'మెగా – అల్లు' కలయిక అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయి లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి ద ష్టిని ఆకర్షించింది. మరికొన్ని రోజుల్లో అల్లు శిరీష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తన ఫామ్ హౌస్ లో శుక్రవారం రాత్రి గ్రాండ్ ప్రీవెడ్డింగ్ పార్టీ నిర్వహించారు. ఈ వేడుకకు రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787